జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 6 మే 2025 | సంపుటి : 15 | సంచిక : 237 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# సూపర్ సిక్స్ అమలు ఎప్పుడు?

- కూటమి ప్రభుత్వం ఏర్పటయిన తొలినాళ్లలో జనసేనలో భారీ స్థాయిలో చేరికలు
- అయితే చేరిన వారంతా పెద్దగా యాక్టివ్ గా లేకపోవడంతో పాటు వారికి ప్రాధాన్యత కూడా దక్కడం లేదన్న అభిప్రాయం
- హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి
- కేవలం అమరావతి మీదనే ఫోకస్ పెట్టడం, రాజధాని నిర్మాణానికే నిధులు కేటాయించడం, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలు విసిగిపోయి ఉన్నారు



**అమరావతి**

జనసేనలో చేరికలు నిలిచిపోయాయి. గత కొద్ది రోజుల నుంచి కార్పేటర్లు మినహాయించి అదీ అవసరమైన విశాఖ వంటి ప్రాంతాలల మాత్రమే చేరికలు జరిగాయి. అంతే తప్ప ఒక స్థాయి నేతలు ఎవరూ జనసేనలో చేరకపోవడానికి కారణాలేంటన్న దానిపై పార్టీలో చర్చ జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పటయిన తొలినాళ్లలో జనసేనలో భారీ స్థాయిలో చేరికలు కొనసాగాయి. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సామినేని ఉదయ భాను, కిలారు రోశయ్య తదితరులు పార్టీలో చేరారు. దీంతో ఇంకా అనేక మంది క్యూ లో ఉన్నారన్న ప్రచారం సాగింది. అయితే కొందరు నేతలు టీడీపీ వైపు వెళ్లిపోయారు. కాపు సామాజికవర్గమయినా ఆళ్ల నాని టీడీపీలో చేరిపోయారు. అయితే చేరిన వారంతా పెద్దగా యాక్టివ్ గా లేకపోవడంతో పాటు వారికి ప్రాధాన్యత కూడా - మిగతా3లో



# రైతులకు అండగా వైసీపీ

- అకాల వర్షాలతో అపార నష్టం
- రైతులకు బాసటగా వైఎస్సార్‌సీపీ
- వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలి
- అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించండి
- రాష్ట్రంలో పలుచోట్ల ధాన్యం తడిసిపోయింది
- అనేక ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి

**గుంటూరు**

ఏపీలో అధికార యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉందని, రైతులు నష్టపోకుండా ప్రభుత్వం సరైన చర్యలేవీ చేపట్టలేదని వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఏపీలో అకాల వర్షాలపై పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్లు, ముఖ్యనాయకులతో సోమవారం వైఎస్ జగన్ టెలికాన్ఫరెన్స్ - మిగతా3లో



# అప్పు ఇవ్వొద్దు

- పాక్‌పై భారత్ ఫైనాన్షియల్ స్ట్రైక్..
- ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్‌కు రుణాలు ఇవ్వొద్దని విజ్ఞప్తి
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంక్ చీఫ్‌తో ప్రత్యేకంగా భేటీ
- ఆదేశానికి అప్పిస్తే.. ఆ సొమ్ము మొత్తం ఉగ్ర సంస్థల ఖాతాల్లోకి వెళు తోంది

# ఉపాధి అవకాశాలే లక్ష్యం



- ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థతో ఏపీ ఒప్పందం
- పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి ప్రమాణాలతో 9వేల మంది యువతకు శిక్షణ
- అనంతపురంలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు
- రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు

**అమరావతి**

ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని యువతకు ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంగా విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవకాశాలను - మిగతా3లో



# భారత్‌కు అండగా ఉంటాం

- ప్రధాని నరేంద్ర మోదీతో ఫోన్‌లో మాట్లాడిన రష్యా అధ్యక్షుడు పుతిన్
- ఉగ్రవాదాన్ని అరికట్టడంలో భారత్ కు పూర్తిగా సహకరిస్తామని హామీ
- ఈ దారుణమైన దాడికి పాల్పడిన వారిని, వారి మద్దతుదారులను చట్టం ముందుకు తీసుకురావాలి

# ఏడాదిలో ఐదు లక్షల ఉద్యోగాలు

- ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా ప్రభుత్వ పథకాలు
- సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజల సంతృప్తి, ప్రభుత్వ సేవలను ఎంత మెరుగ్గా ప్రజలకు అందించబడుతున్నాయి
- ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రజలకు ఏవిధంగా అందుతున్నాయి



**అమరావతి**

ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా ప్రభుత్వ పథకాల అమలు తీరును మెరుగు పర్చేందుకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజల సంతృప్తి, ప్రభుత్వ సేవలను ఎంత మెరుగ్గా ప్రజలకు అందించబడుతున్నాయి అనే ఆలోచనతో - మిగతా3లో




## ప్రతీకారం తీర్చుకోవడానికి

# ప్లాన్ రెడీ

- ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు
- లక్ష్యాలు, దాడి సమయం అవి నిర్ణయిస్తాయి
- ప్రభుత్వ ఈ నిర్ణయం తర్వాత, పాకిస్తాన్‌లో భయం మొదలైంది
- పాకిస్తాన్ సైన్యం ఎల్ఓసిపై కాల్పుల విరమణను నిరంతరం ఉల్లంఘిస్తోంది.
- ప్రధాని మోదీతో రక్షణ కార్యదర్శి కీలక భేటీ

# అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుంది

- ఆ రెండు దేశాలు సహకార స్ఫూర్తితో సమస్యలను పరిష్కరించుకోవాలి
- భారతదేశం, శ్రీలంక ప్రభుత్వాలు పరస్పర సహకార స్ఫూర్తితో ఈ సమస్యలను పరిష్కరించడానికి నిర్మాణాత్మక చర్చలు చేయడం అత్యవసరం
- ఇరువైపులా మత్స్యకారుల భద్రత, గౌరవాన్ని నిలబెట్టడానికి నిరంతర ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా
- "కాగా రాజధాని అమరావతి ప్రపంచస్థాయి, సర్వశ్రేష్ఠ రాజధానిగా నిలుస్తుంది



**అమరావతి**

ఇటీవల బంగాళాఖాతంలో జరిగిన ఐదు వేర్వేరు సంఘటనలలో తమిళనాడు కు చెందిన 24 మంది భారతీయ మత్స్యకారులకు సంబంధించిన సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా పోస్టు చేశారు. "నాగపట్నం జిల్లాకు చెందిన ఈ మత్స్యకారులు సముద్రంలో జరిగిన ఘర్షణల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గాయపడ్డారని తెలుసుకోవడం బాధాకరం, భారతదేశం.. శ్రీలంక మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాల దృష్ట్యా, పునరావృతమయ్యే ఈ సంఘటనలను గమనించి, ఈ పునరావృత పరిస్థితులను స్నేహపూర్వకంగా పరిష్కరించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరుతున్నాను" అని పోస్టు చేశారు. - మిగతా3లో

## ఉద్రిక్తతలు కొనసాగితే

# పాకిస్థాన్‌కే నష్టం

- మూడీస్ సర్వేలో వెల్లడి
- ఉద్రిక్తతలవల్ల భారత్‌తో పోల్చుకంటే పాకిస్థానే తీవ్రంగా నష్టపోతుంది.
- ఉద్రిక్తల కారణంగా పాకిస్థాన్ వృద్ధిరేటు మందగించడం, నిధుల సేకరణకు పాక్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో ఇబ్బందులు
- పాకిస్థాన్‌కు బాహ్య అప్పుల లభ్యత పరిమితమైపోవడంతోపాటు ఆ దేశ విదేశీ మారకద్రవ్య నిల్వలు కరిగిపోతాయి



# కులగణనను వ్యతిరేకించిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ :** కుల గణన నిర్వహించాలని ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపడతామని ఇటీవల స్పష్టం చేసింది. కుల గణనకు సంబంధించి రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్ నేతలు ఇది తమ విజయమని చెబుతున్నారు. అయితే 'సంవిధాన్ బచావో ర్యాలీ' సందర్భంగా కుల గణనను కేంద్రం జాప్యం చేయకుండా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆర్టికల్ 15 (5) ను అమలు చేయాలని గత వారం అచిఅ సమావేశంలో చేసిన డిమాండ్లను లేవనెత్తాలని ంఎఅఅ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ విభాగాలను ఆదేశించారు.రాహుల్ గాంధీ చేసిన కృషి, పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం కుల గణనకు నిర్ణయం తీసుకుందని ప్రజల్లోకి తీసుకెళ్లాలని వేణుగోపాల్ అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ నేతలకు సూచించారు. కానీ గతంలో న్యాయ మంత్రిత్వ శాఖ కుల గణన చేపట్టాలని యూపీఏ హయాంలో సూచించగా అప్పటి కాంగ్రెస్ పార్టీ దాన్ని వ్యతిరేకించినట్లు సమాచారం. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి దశబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. ఆ సమయంలో సమగ్ర కుల గణనను నిర్వహించని కారణంగానే దేశంలో కీలకమైన డేటా అందుబాటులో లేకుండా పోయిందని ఆరోపణలు న్నాయి. కుల గణనతో ఇతర వెనుకబడిన తరగతులు , జనరల్ కేటగిరీతో సహా అన్ని కులాల జనాభా లెక్కలతో పాటు వారి ఆర్థిక స్థితిగతుల గురించి కీలకమైన సమాచారం లభిస్తుంది. కానీ కాంగ్రెస్ పలు రాజకీయ కారణాల వల్ల కుల గణనను విస్మరించింది.






### కుల గణనపై గతంలో కాంగ్రెస్..

స్వాతంత్ర్యంవచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ జనాభా లెక్కలు చేసింది. కానీ కుల జనాభా గణన డిమాండ్‌ను విస్మరించింది. దాంతో కులాల వారిగా జనాభాపై డేటా అందుబాటులో లేదు. పలు రాజకీయ, సామాజిక కారణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం, యూపీఏ ప్రభుత్వాలు కుల గణన చేటప్టలేదని రిపోర్టులు చెబుతున్నాయి. 1931: భారత్‌లో చివరిసారిగా కుల గణన చేపట్టారు. ాఃఅలతో సహా అన్ని కులాల లెక్కలు తేల్చారు. అప్పటి నుండి, జనాభా లెక్కల్లో ాఅ (షెడ్యూల్డ్ కులాలు), ాు (షెడ్యూల్డ్ తెగలు) కు సంబంధించిన డేటా మాత్రమే అందుబాటులో ఉంది. సామాజిక న్యాయం, రిజర్వేషన్లకు, సంక్షేమ పథకాలకు కులాల జనాభా లెక్కలు చాలా ముఖ్యం.

### దశాబ్దాలుగా కాంగ్రెస్ ఏం చేసింది..

1. 1947-1989: కాంగ్రెస్ ఆధిపత్యం కారణంగా కులాల వారీగా జనాభా లెక్కలు తేల్చలేదు. స్వాతంత్ర్యం పొందినప్పటి నుంచి 1989 వరకు దాదాపు కాంగ్రెస్ ఏకపక్షంగా పాలించింది. దాంతో ప్రధాన ప్రతిపక్షం లేని కారణంగా కుల గణన డిమాండ్ అంతగా రాలేదు. దాంతో కుల గణన చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడూ చొరవ తీసుకోలేదు.పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ నుంచి రాజీవ్ గాంధీ ప్రభుత్వాలు కుల గణనను విస్మరించాయి. దీన్ని కాంగ్రెస్ ప్రభుత్వాలు విభజన శక్తిగా భావించాయి. కులం కారణంగా సామాజిక విచ్ఛిన్నతకు దారితీస్తుందని భావించారు.1990 దశకం: మండల్ కమిషన్ సిఫార్సులు, మరోవైపు కాంగ్రెస్ సైలెంట్

వి.పి. సింగ్ ప్రభుత్వం 1990లో మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేసింది. దాంతో ాఃఅలకు రిజర్వేషన్లు లభించాయి. కాంగ్రెస్ దానిని వ్యతిరేకించలేదు. తెలివిగా కుల గణన డిమాండ్ చేయకుండా మౌనం వహించింది. ఈ అంశాన్ని తన ప్రధాన ఎజెండాలో చేర్చలేదు.2011: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సామాజిక, ఆర్థిక సర్వే

యూపీఏ 2 హయాంలో మన్మోహన్ సింగ్ నేతృత్వం 2011లో సామాజిక- ఆర్థిక, కుల గణన నిర్వహించింది. దాదాపు 80 ఏళ్ల తర్వాత మళ్ళీ కులాల వారీగా జనాభా లెక్కల సేకరణకు ఇది బీజం వేసింది. ఆ సర్వేలో లెక్కలు సేకరించారు. కానీ అది అస్తవ్యస్తంగా, అసంపూర్ణంగా, వివాదాస్పదంగా మారింది. దేశంలో 46 లక్షలకు పైగా కులాలు ఉన్నాయని.. ఒకే కులం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో తీరుగా ఉందని సర్వేలో పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వం ఈ లెక్కలు వెల్లడించలేదు. 2015లో ఎన్డీయే ప్రభుత్వ హయాంలో, కుల ఆధారిత డేటా బదులుగా.. సామాజిక-ఆర్థిక డేటా మాత్రమే ప్రచురించారు.

### 2014- 2020: ఏ డిమాండ్ లేదు..

కాంగ్రెస్ 2014లో అధికారం కోల్పోయింది. ప్రతిపక్షంలో ఉన్నా కూడా, కుల గణనకు సంబంధించి ఏ డిమాండ్ చేయలేదు. దానిపై స్పష్టమైన విధానం సైతం లేదు.

### 2021 నుంచి నేటికి....

2021 నుంచి కాంగ్రెస్ వైఖరి మారింది. ప్రాంతీయ పార్టీలు ఎస్పీ, డీఎంకే, ఆర్జేడీ, జేడీయూ,కుల గణనను డిమాండ్ చేయడంతో క్రమంగా కాంగ్రెస్ సైతం కుల గణనకు డిమాండ్ చేసింది. గత ఏడాది ఎన్నికల సమయంలో కాంగ్రెస్ దీన్ని తమ ఆయుధంగా వాడుకోవాలని చూసింది. తాము అధికారంలోకి వస్తే సామాజిక న్యాయం కోసం "కుల ఆధారిత జనాభా గణన" అవసరమని రాహుల్ గాంధీ అన్నారు. జనాభా ప్రాతిపదికన హక్కులు, అవకాశాలు అని చెప్పారు.

### రాజకీయ, ఓటు బ్యాంకు కారణాలతో మౌనమా..

కుల జనాభా లెక్కల డేటా సమాజంలో వర్గ విభజన చేసి బ్రహ్మణ, వైశ్యులు సహా అగ్ర కులాల ఓటు బ్యాంకు దూరమవుతుందని భావించారు. కుల గణన డేటా సామాజిక విభజనతో కాంగ్రెస్ ఓటు బ్యాంకుపై ప్రభావం చూపుతుందని భావించడం. ాఃఅల రాజకీయాల్లో కాంగ్రెస్ స్పష్టమైన విధానాన్ని పాటించలేదు. ఈ విషయంపై వారికి ఎలాంటి విధానం లేకపోయింది. వనరుల కొరత, డేటా నాణ్యత లాంటివి సాకుగా చూపుతూ కుల గణన జోలికి వెళ్లలేదు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల మాట్లాడుతూ, "90 శాతం మంది ప్రజలు వ్యవస్థకు బయట ఉన్నారు. వారికి టాలెంట్ ఉన్నా అవకాశాలు రావడం లేదు. అందుకే, కుల గణన చేపట్టి అందరికీ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. మండల్ కమిషన్ సూచనల తరువాత దేశంలో కుల గణనపై ఆసక్తి నెలకొంది. ఆర్జేడీ, జేడీయూ, డీఎంకే లాంటి పార్టీలు ఇదే ఆలోచన చేయగా.. కాంగ్రెస్ వారికి మద్దతు ఇచ్చింది.

### యూపీఏ హయాంలో కులాల లెక్కలు వెల్లడి కాలేదు

యూపీఏ 2 హయాంలో 2011-2012లో సామాజిక-ఆర్థిక, కుల గణన (ాఇఅఅ) నిర్వహించింది. దేశ వ్యాప్తంగా లెక్కలు తీసినా ప్రభుత్వం కులాల వారీగా జనాభా వివరాలను బహిర్గతం చేయలేదు. 2012లో సర్వే చేయగా, 2013లో డేటా రెడీ చేశారు. ఎన్నికల్లో నెగ్గాక డేటా విడుదల చేయాలనుకోగా.. 2014లో అధికారం కోల్పోవడంతో కులాల లెక్కలు బహిర్గతం కాలేదు.

# ప్రతీకారం తీర్చుకోవడానికి ప్లాన్ రెడీ


**న్యూఢిల్లీ :** పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. పాకిస్తాన్ పై భారతదేశం కఠిన చర్యలు తీసుకుంటోంది. ఉగ్రవాదం పోరులో అమెరికా, రష్యా సహా అనేక ప్రపంచ దేశాలు భారతదేశానికి అండగా నిలుస్తున్నాయి. ఇదిలా ఉండగా, దేశ రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ ప్రధాని నరేంద్ర మోదీని ప్రధానమంత్రి నివాసంలో కలిశారు. నేవీ, వైమానిక దళ అధిపతుల తర్వాత, రక్షణ కార్యదర్శితో ప్రధాని మోదీ సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఏప్రిల్ 22న, అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్ ఎగువ ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన బైసారన్ వద్ద ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరిపారు. ఈ సమయంలో, ఉగ్రవాదులు 26 మంది అమాయకులను దారుణంగా హతమార్చారు. ప్రాణాలు కోల్పోయిన వారిలో ఎక్కువ మంది పర్యాటకులే. 2019 పుల్వామా దాడి తర్వాత జరిగిన అతిపెద్ద ఉగ్రవాద దాడిగా భారత్ భావించింది. ఈ దాడి తర్వాత భారతదేశం కఠినమైన చర్యలు తీసుకుంది. ఏప్రిల్ 26న, ప్రధానమంత్రి మోదీ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ సిబ్బంది చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ సహా త్రివిధ దళాల అధిపతులతో ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం దాదాపు గంటన్నర పాటు కొనసాగింది. ఇందులో ప్రధాని మోదీ పాకిస్తాన్‌పై చర్య తీసుకోవడానికి అన్ని దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. 'సైన్యం తన సౌలభ్యం ప్రకారం సమయం, లక్ష్యాన్ని నిర్ణయించుకోవడం ద్వారా ప్రతీకారం తీర్చుకోవాలి'



అని ప్రధాని మోదీ సమావేశంలో అన్నారు. ప్రభుత్వ ఈ నిర్ణయం తర్వాత, పాకిస్తాన్‌లో భయం మొదలైంది. పాకిస్తాన్ సైన్యం ఎల్ఓసిపై కాల్పుల విరమణను నిరంతరం ఉల్లంఘిస్తోంది. దీనికి భారత సైన్యం తగిన సమాధానం ఇస్తోంది. మరోవైపు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్న పాకిస్థాన్, చౌకబారు మిస్సైల్స్‌ను ప్రయోగిస్తూ, భారత్ దేశాన్ని రెచ్చగొడుతోంది.ఈ నేపథ్యంలోనే అప్రమత్తమైన భారత ప్రభుత్వం ఉగ్రవాదంపై కఠన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే గత ఆదివారం(మే 4) ప్రధానమంత్రి నివాసంలో భారత వాయుసేన చీఫ్ ఏపీ సింగ్ ప్రధాని మోదీని కలిశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత జరిగిన ఈ సమావేశం జాతీయ భద్రతకు సంబంధించిన విషయాలకు చాలా ముఖ్యమైనది. ఈ సమావేశంలో ఐఏఎఫ్ చీఫ్ వైమానిక దళం సన్నాహాల గురించి ప్రధాని మోదీకి తెలియజేసినట్లు సమాచారం. శుక్రవారం (మే 2) నాడు, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ త్రిపాఠి కూడా లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని ఆయన నివాసంలో ప్రధానమంత్రిని కలిశారు. దాదాపు గంటసేపు ప్రధాని మోదీతో జరిగిన సమావేశంలో, నేవీ చీఫ్ నేవీ ప్రస్తుత సన్నాహాల గురించి వివరించారు. ఇటీవల, భారత నావికాదళ యుద్ధనౌకలు అరేబియా సముద్రంలో అనేక నౌకా విధ్వంసక క్షిపణులను ప్రయోగించాయి.పహల్గామ్ దాడి జరిగిన వెంటనే జరిగిన అఊూ సమావేశంలో పాకిస్తాన్‌కు భారతదేశం పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. పాకిస్తాన్ తో సింధు నదీ జలాల ఒప్పందాన్ని భారత ప్రభుత్వం రద్దు చేసింది. భారతదేశం పాకిస్తాన్ వీసాను కూడా రద్దు చేసింది. భారత్‌లో ఉన్న పాకిస్తానీ పౌరులను వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. ఇస్లామాబాద్‌లోని హైకమిషన్‌లో సిబ్బంది సంఖ్యను తగ్గించి,భారతదేశంలోని తన హైకమిషన్‌లో సిబ్బందిని తగ్గించాలని పాకిస్తాన్‌ను కోరింది. దీంతో పాటు, పాకిస్తాన్ విమానాలకు భారతదేశం గగనతలాన్ని, పాకిస్తాన్ జెండా ఎగురుతున్న నౌకలకు పోర్టు ప్రవేశాన్ని మూసివేసింది. పాకిస్తాన్ నుండి అన్ని రకాల దిగుమతులను భారతదేశం నిషేధించినప్పుడు పాకిస్తాన్ అతిపెద్ద దెబ్బను ఎదుర్కొంది.

## అప్పు ఇవ్వొద్దు

ఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌పై భారత్ ఫైనాన్షియల్ స్ట్రైక్ చేస్తోంది భారత్. ఇప్పటికే ఐఎంఎఫ్ తలుపు తట్టిన ప్రధాని మోదీ సర్కార్ తాజాగా, ఇటలీలో ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్‌ను సంప్రదించింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్‌కు రుణాలు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేసింది. ఏడీబీ



వార్షిక సమావేశం కోసం ఇటలీకి వెళ్లిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంక్ చీఫ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పాకిస్తాన్‌కు ఇస్తున్న ఏడీబీ రుణాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదేశానికి అప్పిస్తే.. ఆ సొమ్ము మొత్తం ఉగ్ర సంస్థల ఖాతాల్లోకి వెళుతోందని వివరించారు. ఏడీబీ చీఫ్‌తో పాటు, ఇటలీ ఆర్థిక మంత్రి జియాన్‌కార్లో గియోర్గెట్టితో కూడా ప్రత్యేక సమావేశమయ్యారు. పాకిస్తాన్‌కు ఇచ్చే నిధుల విషయంలో పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాగా, మే 4 నుండి 7 వరకు జరగనున్న ఆసియా అభివృద్ధి బ్యాంకు (%ూఅఐదీ%) గవర్నర్ల బోర్డు 58వ వార్షిక సమావేశంలో సీతారామన్ ఇటాలి మిలాన్‌లో పర్యటిస్తున్నారు. గవర్నర్ల బోర్డు వార్షిక సమావేశానికి నిర్మలా సీతారామన్ భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్నారు

## భారత్‌కు అండగా ఉంటాం

**న్యూఢిల్లీ:** భారత ప్రధాని నరేంద్ర మోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్ చేసి మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్-పాకిస్తాన్ ల మధ్య చోటు చేసుకున్న ఉద్రిక్త పరిస్థితుల నడుమ.. భారత్ కు అండగా ఉంటామని రష్యా అధ్యక్షుడు పుతిన్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం మోదీకి ప్రత్యేకంగా ఫోన్ చేసిన పుతిన్.. ఉగ్రవాదాన్ని అరికట్టడంలో భారత్ కు పూర్తిగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఏప్రిల్ 22వ తేదీన పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు మృతిచెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు పుతిన్,. ఈ విషయాన్ని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రన్ ధీర్ జైశ్వాల్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరుకు రష్యా అండగా ఉంటుందని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ దారుణమైన దాడికి పాల్పడిన వారిని, వారి మద్దతుదారులను చట్టం ముందుకు తీసుకురావాలని పుతిన్ నొక్కి చెప్పినట్లు స్పష్టం చేశారు ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్తాన్ ల మధ్య యుద్ధ వాతావరణ తలపిస్తోంది. ఈ ఉగ్రవాద చర్య పాకిస్తాన్ భూ భాగం నుంచే జరిగిందేనని బలంగా నమ్ముతున్న భారత్.. ఆ మేరకు ఆంక్షలు విధిస్తూ వస్తోంది. పాకిస్తాన్ ను అష్టదిగ్బంధనం చేసి ఉక్కిరి బిక్కిరి చేసే యత్నాలను ఇప్పటికే భారత్ ప్రారంభించింది. పాకిస్తాన్ పౌరులు భారత్ ను విడిచి వెళ్లిపోవాలనే ఆదేశాల దగ్గర్నుంచి పలు నిషేధాజ్ఞల్ని భారత్ అమలు చేస్తూ వస్తోంది.

## 1500 కోట్ల మనీల్యాండరింగ్ కేసులో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ధరమ్ సింగ్ చౌకర్ అరెస్ట్

**చండీఘడ్ :** కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ధరమ్ సింగ్ చౌకర్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇవాళ అరెస్టు చేశారు. సుమారు 1500 కోట్ల మనీల్యాండరింగ్ కేసులో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీలోని ఓ హోటల్ నుంచి అతన్ని కస్టడీలోకి తీసుకున్నారు. హర్యానాలోని సమల్కా ప్రాంతంలో మాజీ ఎమ్మెల్యే ధరమ్ సింగ్ రాజకీయాల్లో పేరుగాంచిన వ్యక్తి. ఆ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా రెండు సార్లు ఎన్నికయ్యారు. ఇదే స్కామ్‌తో లింకున్న వ్యక్తులను ఈడీ అరెస్టు చేసింది. ధరమ్ సింగ్ కుమారుడు సికందర్ చౌకర్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. షెల్ కంపెనీలకు మనీల్యాండరింగ్ చేసినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. రియల్ ఎస్టేట్‌తో పాటు ఇతర రంగాల్లో చోటుచేసుకున్న ఆర్థిక అక్రమాల నేపథ్యంలో దర్యాప్తు చేపట్టారు. 2023లో గురుగ్రామ్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ విచారణ చేపట్టింది.మాజీ ఎమ్మెల్యే ధరమ్ చోకర్ అతని కుమారులు ఇద్దరు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు. 1500 ఇండ్లు కట్టిస్తామని చెప్పి సుమారు 363 కోట్లు వసూల్ చేశారు. గురుగ్రామ్‌లో సెక్టార్ 68లో ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. 2021-22 నాటికి ఇండ్లను కట్టిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఆ కమిట్‌మెంట్‌కు కట్టుబడి లేరు. మహిర గ్రూపునకు వ్యతిరేకంగా ధర్నాలు, ఆందోళనలు జరిగాయి. కంపెనీ డైరెక్టర్లు డబ్బును అక్రమంగా తరలించినట్లు ఈడీ ఆరోపించింది. నిర్మాణ ఖర్చులకు చెందిన నకిలీ పత్రాలు చూపించారు.ఫేక్ బిల్లులు, ఇన్‌వాయిస్‌లు చూపించి.. మహిరా డైరెక్టర్లు ఆ డబ్బును వ్యక్తిగత అవసరాలకు వాడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. మహిర గ్రూపునకు చెందిన వాహనాలు, నగదు, బంగారం, నగలను 2023 జూలైలో సీజ్ చేశారు. 2009లో తొలిసారి హర్యానా జనహిత్ కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేసి గెలిచారు. ఇక ఆ తర్వాత కాంగ్రెస్ లో చేరారాయన. 2014లో ఆయన ఎన్నికల్లో ఓడిపోయారు. మళ్లీ 2019లో సమల్కా నుంచి ఆయన గెలిచారు.

## ఉద్రిక్తతలు కొనసాగితే పాకిస్థాన్‌కే నష్టం



పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ఉద్రిక్తలు ఇలాగే కొనసాగితే పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ హెచ్చరించింది. ఉద్రిక్తతలవల్ల భారత్‌తో పోల్చుకంటే పాకిస్థానే తీవ్రంగా నష్టపోతుందని తెలిపింది. ఉద్రిక్తల కారణంగా పాకిస్థాన్ వృద్ధిరేటు మందగించడం, నిధుల సేకరణకు పాక్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో ఇబ్బందులు లాంటివి తలెత్తుతాయని మూడీస్ పేర్కొంది. పాకిస్థాన్‌కు బాహ్య అప్పుల లభ్యత పరిమితమైపోవడంతోపాటు ఆ దేశ విదేశీ మారకద్రవ్య నిల్వలు కరిగిపోతాయని మూడీస్ హెచ్చరించింది. ఇప్పుడు విదేశీ అప్పుల చెల్లింపులకు అవి సరిపోని పరిస్థితి నెలకొన్నట్లు వెల్లడించింది. ఈ పరిస్థితుల్లో కూడా పాకిస్థాన్ ఐఎంఎఫ్ నిబంధనలు పాటించాల్సి ఉంటుందని పేర్కొంది. అదేవిధంగా భారత ఆర్థికవ్యవస్థ బలంగానే ఉంటుందని, స్థిరమైన వృద్ధిరేటును నమోదు చేస్తుందని మూడీస్ తెలిపింది. దీనికి తోడు నాణ్యమైన ప్రభుత్వ వ్యయాలు, ప్రజల వినిమయ శక్తి చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఉంటాయంది. ప్రస్తుత ప్రాంతీయ ఉద్రిక్తతల ప్రభావం అతి స్వల్పంగానే ఉంటుందని పేర్కొంది. భారత ఆర్థిక కార్యకలాపాల్లో పెద్దగా ఇబ్బందులు ఉంటాయని అనుకోబోమని, ఎందుకంటే భారత్‌కు పాక్‌తో ఉన్న ఆర్థిక సంబంధాలు అతి తక్కువని, భారత్ మొత్తం ఎగుమతుల్లో ఇస్లామాబాద్‌కు వెళ్లేవి 0.5 శాతం మాత్రమేని మూడీస్ వెల్లడించింది. 'ఇక మా జియోపొలిటికల్ అంచనా ప్రకారం భారత్-పాక్ మధ్య పరిమిత స్థాయిలోనే సైనిక ప్రతిస్పందనలు ఉండవచ్చు. ఇక సమయాన్ని బట్టి అప్పుడప్పుడు ఇవి ఎగసిపడవచ్చు. ఇరుదేశాలకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇలానే జరుగుతోంది. అంతేకానీ విస్తృతస్థాయి సైనిక ఘర్షణకు ఇవి దారితీయవు' అని మూడీస్ రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది.

## ఎవరీ బీజేపీ లీడర్? భద్రతా దళాలతో మంచులో రన్నింగ్



**న్యూఢిల్లీ:** పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్న వేళ.. ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. బీజేపీకి చెందిన సీనియర్ నాయకుడు భద్రతా సిబ్బందితో మంచులో పరుగెడుతూ దాని వెనుక బ్యాక్ గ్రౌండ్‌లో ఓ బాలీవుడ్ సాంగ్ ? ప్లే అవుతున్న వీడియో ఇప్పుడు విశేషంగా వార్తల్లో నిలిచింది.

### ఎవరీ బీజేపీ లీడర్?

రవీందర్ రైనా.. బీజేపీలో సీనియర్ నాయకుడు. జమ్మూ కశ్మీర్ బీజేపీ మాజీ చీఫ్, మాజీ ఎమ్మెల్యే ఈయన. అయితే ఎప్పుడు వార్తల్లో పెద్దగా కనిపించని రవీందర్ రైనా.. ఒక్కసారిగా హాట్ టాపిక్ గా నిలిచారు. ఒ?క బృదం భద్రతా బలగాల్ని వెంట బెట్టుకుని ఆయన కూడా మంచులో పరుగెడుతూ కనిపించారు. దీనికి సంబంధించిన షార్ట్ వీడియోను ఆదివారం సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, ఇప్పుడు అది వైరల్ గా మారింది.

### మండిపడ్డ కాంగ్రెస్

దీనిపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. భద్రతా బలగాల్ని ఈ తరహాలో ఉపయోగించుకుంటారా అంటూ మండిపడింది. ఈ వీడియోపై సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సుప్రియా శ్రినాతే ధ్వజమెత్తారు. పహల్గామ్ దాడి తర్వాత దేశం అంతా తీవ్ర శోకంలో ఉంటే ఇలా చేయడం సమంజసం కాదంటూ విమర్శించారు. పహల్గామ్ ఉగ్రదాడిలో కొంతమంది తన కుమారుల్ని కోల్పోగా, మరికొంతమంది తల్లిదండ్రుల్ని, పలువురు భర్తల్ని కోల్పోయారు. మరి ఈయన అయితే మంచి రిథమ్ లో ఉన్నారు. రీల్స్ షూటింగ్ చేసుకుంటున్నారు. భద్రతా సిబ్బందిని దుర్వినియోగం చేస్తున్నారు. ఇది నిజంగా సిగ్గు పడాల్సిన చర్య' అంటూ మండి పడ్డారు.

# ఏడాదిలో ఐదు లక్షల ఉద్యోగాలు

-మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయుల తో మాట్లాడుతూ ఆర్టీజీఎస్, ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రజలకు ఏవిధంగా అందుతున్నాయి, వారి సంతృప్తి స్థాయి ఏ విధంగా ఉంది, ఏమైనా అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయా, అధికారులు ప్రజలను ఏ విధంగా అయినా ఇబ్బందులకు గురిచేస్తున్నారా అనే పలు అంశాలపై ఐవిఆర్ఎస్, ఇతర మార్గాల ద్వారా కొన్ని వేల మంది లబ్ధిదారులను ఇంటర్వ్యూ చేసి నివేదికలను సేకరించడం జరుగుచున్నదన్నారు. గత కొన్ని మాసాలుగా సేకరించిన నివేదికలను పరిశీలిస్తే ప్రజల సంతృప్తి స్థాయి క్రమేణా పెరుగుతూ వస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఉదాహణకు ఎన్.టి.ఆర్.భరోసా ఫించను పథకం అమలు తీరును గత మూడు నాలుగు మాసాలుగా పరిశీలిస్తే ప్రతి నెలా ఫించనుదార్ల సంతృప్తి స్థాయి పెరుగుతూ రావడం గమనించడం జరిగిందన్నారు. ఇంటి వద్దనే ఫించను ఇవ్వడం జరిగిందని 87.8% మంది, అధికారుల ప్రవర్తన బాగుందంటూ 85% మంది మరియు చాలా తక్కువ మంది అక్రమ వసూలకు పాల్పడుతున్నారనే విషయాన్ని గుర్తించడం జరిగిందన్నారు. రాజకీయ దృక్కోణంలో కొంత మంది లబ్దిదారుల ప్రవర్తన ఏ విధంగా ఉన్నా సరే, వారిని శాంతపరుస్తూ వారి సంతృప్తి స్థాయిని కూడా మెరుగు పర్చాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. రెవిన్యూ సేవలు, హౌసింగ్ పై జరిగిన సమీక్షలో లబ్దిదారులు అన్ని కోణాల్లో సంతృప్తి కరంగా ఉన్నట్లు ఐ.వి.ఆర్.ఎస్. నివేదికలు తెలుపుతున్నాయని మంత్రి తెలిపారు.

**ప్రాజెక్టు-5.00 లక్షలు.....**

దేశంలో ఎక్కడా లేనివిధంగా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను సృష్టించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుచున్నదని, ఆ లక్ష్య సాధనలో భాగంగా ఏడాది కాలంలో ఐదు లక్షల ఉద్యోగాలను సృష్టించాలనే లక్ష్యంతో ప్రాజెక్టు-5.00 లక్షల వినూత్నమైన కార్యాచరణను ప్రభుత్వం రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని గ్యాడ్యుయేట్స్ అందరికీ ఒక స్కిల్ టెస్టు పెట్టి, వారి స్కిల్స్ ను అంచనా వేసి, అందుకు దగ్గట్టుగా వారికి రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో పరిశ్రమల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఇందుకై ఒక మానిటరింగ్ ఏజన్సీని మరియు సర్వే ప్లాట్ ఫార్మను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ర్యాండమ్ గా, శాంపుల్ గా దాదాపు 1,000 మందికి సచివాలయం వద్ద స్కిల్ టెస్టును నిర్వహించగా, ఇంజనీరింగ్ విద్యార్థులు అందరూ ఎటు వంటి శిక్షణా లేకుండా ఉద్యోగాలు పొందేందుకు అర్హత సాదించారన్నారు. అయితే సైన్సు, ఇతర విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ అంజేయాల్సిన అవసరాన్ని గుర్తించినట్లు మంత్రి తెలిపారు. ఇదే విధంగా రాష్ట్రంలోని గ్యాడ్యుయేట్స్ అందరికీ స్కిల్ టెస్టు పెట్టి వారి వృత్తి నైపుణ్యాన్ని గుర్తించడం, అవసరమైన వారిక వృత్తి నైపుణ్య శిక్షణను అందజేసే కార్యాక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇందుకై రియల్ టైమ్ ఎక్స్ట్రాక్షన్ ఆఫ్ జాబ్ డాటా యూజింగ్ యాప్స్ ను రూపొందించాలని ముఖ్యమంత్రి అదేశించినట్లు తెలిపారు.

**రియల్ టైమ్ గవర్నెన్సు ధరఖాస్తులు సకాలంలో పరిష్కారం....**

రియల్ టైమ్ గవర్నెన్సు, వాట్సాఫ్ గవర్నెన్సు అంశాలపై కూడా ముఖ్యమంత్రి సమీక్షించడం జరిగిందని, జనవరి 30 నుండి ఏప్రిల్ 25 మద్య కాలంలో దాదాపు 73.1 లక్షల ధరఖాస్తులు అందాయని, వాటిలో 36.38 లక్షల ధరఖాస్తులను విజయవంతంగా పరిష్కరించడం జరిగిందని మంత్రి తెలిపారు. వారానికి దాదాపు ఏడు లక్షల ధరఖాస్తులు వస్తున్నాయని, వాటిలో 50 శాతం వరకూ విజయవంతంగా పరిష్కరించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

**రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలి**

ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేసినట్లు మంత్రి తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఆదివారం కురిసిన అకాల వర్షం వల్ల ఏమైనా పంట, ఆస్తి, ప్రాణ నష్టాలు జరిగినట్లైతే మంగళవారానికల్లా సంబందిత నివేదికను ప్రభుత్వానికి పంపాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. విపత్తుల నిర్వహణ నియమ నిబంధనల మేరకు మానవ, పశు నష్టాలకు సంబంధించి నష్టపరిహారాన్ని వెంటనే అందజేయాలని విపత్తుల నిర్వహణ సంస్థను ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.

**ప్రకృతి విపత్తులపై నెల రోజుల్లో ఖచ్చితత్వ హెచ్చరికలు**

ఉరుములు, మెరుపులు, పిడుగులు, వర్షాలు, తుఫాను, భూగర్బ జలాలు, వడగాల్పులు తదితర 30 రకాల ప్రకృతి విపత్తులు, అంశాలకు సంబందించి ప్రజలను హెచ్చరిస్తూ అప్రమత్తం చేసేందుకు అవసరమై సేవలను నెల రోజుల్లో అందుబాటులోకి తీసుకు రావాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. పిడుగులు పడటం వల్ల చాల మంది గొర్రెల కాపరులు మరణిస్తున్న నేపథ్యంలో దగ్గర్లోని సచివాలయ అధికారులు ఆయా ప్రాంతాలకు ముందుగానే చేరుకుని వారిని అప్రమత్తం చేసేందుకై ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని రూపొందిం చాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.

# ఏపీలో విచిత్రవాతావరణం

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో బుధవారం వరకు భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఉంటాయి. మంగళవారం వరకు పలు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు చెట్ల కిందకు వెళ్లి నిలబడరాదని ఏపీ విపత్తులు నిర్వహణ శాఖ సూచించింది. మరోవైపు రానున్న రెండు రోజులు ఉష్ణోగ్రతలు 41.5 డిగ్రీల నుంచి 43 డిగ్రీల మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారుశ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం , అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి-మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరోవైపు కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, కృష్ణా, ఎన్టీఆర్, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఆదివారం నాడు మోస్తరు వర్షాలు కురవనున్నాయి. తిరుపతి మంగనెల్లూరులో శనివారం 42.8 డిగ్రీల పగటి ఉష్ణోగ్రత నమోదైంది. బలమైన ఈదురుగాలులు వీచే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కిందకు వెళ్లకూడదని సూచించారు. నేడు కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు 41-42.5లీఅ మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందని, ఎండల నుంచి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నాయి. విశాఖ, అల్లూరి, ఉభయ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు.. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురవనున్నాయి. పలు ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశముందన్న రాష్ట్ర విపత్తుల నిర్వహణశాఖ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మరోవైపు విజయవాడ నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. భారీ ఈదురు గాలులు, ఉరుములతో వర్షం కురుస్తోంది. వాతావరణం చల్లగా మారడంతో సేదదీరుతున్నారు నగర ప్రజలు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం అంచనా వేసింది.

**రెడ్ అలెర్ట్...**



5 జిల్లాలకు రెడ్ అలర్ట్, 6 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారరు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్. ప్రకాశం,కృష్ణా,బాపట్ల, నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు చెప్పారు. పిడుగులు కూడా పడొచ్చు. గంటకు 60-85 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ఇక అల్లూరి సీతారామరాజు, విజయనగరం, అనకాపల్లి పలు చోట్ల పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలు కురవొచ్చు. విశాఖ, కాకినాడ, కోనసీమ పరిసర జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. హోర్డింగ్స్, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదని సూచించారు. ప్రకాశం, కృష్ణా, బాపట్ల, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయంది. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. గంటకు 60-85 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయంది.ఇక అల్లూరి సీతారామరాజు, విజయనగరం, అనకాపల్లి, విశాఖ, కాకినాడ, కోనసీమ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది విపత్తుల నిర్వహణ సంస్థ. ఈ జిల్లాల్లో పలు చోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయంది. విశాఖ, కాకినాడ, కోనసీమ పరిసర జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వానలు పడతాయంది. ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. హోర్డింగ్స్, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదని చెప్పింది. అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది.

# జగన్ అష్టదిగ్భంధనం

**విజయవాడ :** వైసీపీ అధినేత జగన్ కు ఇప్పుడు కష్టాలు మొదలవుతాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తి కావస్తుండటంతో ఇక జగన్ ను అన్ని రకాలుగా అష్ఠదిగ్భం ధనం చేసే పనిలో ఉన్నారు. ఎటూ కదలకుండా కేసులు జగన్ ను చుట్టుముట్టే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నా యి. టీడీపీ కార్యకర్తలు ఎప్పటి నుంచో జగన్ అరెస్ట్ కోసం ఎదురు చూస్తున్నారు. తమ అధినేత చంద్రబాబును నాడు స్కిల్ డెవెలెప్ మెంట్ స్కామ్ కేసులో అరెస్ట్ చేసి యాభై రెండు రోజుల పాటు రాజమండ్రి జైలులో ఉంచిన ఘటనను నేటికీ మరిచిపోలేకపోతున్నారు. చిన్నా చితాకా నాయకులను అరెస్ట్ చేసినప్పటికీ, వివిధ కేసులను నమోదు చేసినప్పటికీ వారు శాంతించడం లేదు. అసలు పెద్ద చేపను పట్టుకోవాలంటూ సోషల్ మీడియాలో తెలుగు తమ్ముళ్లు ఫైర్ అవుతున్నారు. దీంతో ఒక్కొక్క కేసు కూడా జగన్ మెడకు చుట్టుకునే అవకాశాలున్నాయి. మద్యం స్కామ్ కేసులో కీలక నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు జగన్ పై కేసులు నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన రాజ్ కసిరెడ్డి ఇచ్చిన వాంగ్మూలంతో పాటు కస్టడీలో ఆయన చెప్పిన విషయాలతో జగన్ పై కేసు నమోదు చేయడానికి సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే ఆషామాషీగా కాకుండా పక్కా ఆధారాలతో కేసులు నమోదు చేయాలని పై నుంచి ఆదేశాలు ఉండటంతో అన్నీ ఆధారాలను తీసుకున్న తర్వాత కేసు నమోదు చేసే అవకాశముందిమరొకవైపు గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఇసుక దందాపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇసుకతో పాటు పక్కా ఇళ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలను కూడా బయటకు తీస్తున్నారు. ఇక విశాఖపట్నంలో పలు చోట్ల భూకబ్జాలకు పాల్పడిన విషయాలపై కూడా కేసులు నమోదయ్యే అవకాశాలున్నాయి. వీటన్నింటికీ సూత్రధారి జగన్ అని పోలీసు వర్గాలు అనుమానిస్తున్నాయి. జగన్ ను అరెస్ట్ చేయాలంటే ఒక్క కేసుతో సరిపెట్టడం కంటే వరస కేసులు నమోదు చేస్తూ జైలులో నుంచి బయటకు రానివ్వకుండా చేయాలన్న ఆలోచనలో ఉండి అన్ని కేసులను కూలంకషంగా శోధించి అందుకు సంబంధించిన ఆధారాలను పకడ్బందీగా సేకరిస్తున్న పోలీసులు త్వరలోనే కేసు నమోదు చేయాలన్న ఉద్దేశ్యంతో ఉన్నట్లు తెలిసింది. అందుకే ఇన్ ఛార్జుల సమావేశంలో... రాజధాని అమరావతి నిర్మాణ పనులు ప్రారంభమయ్యే వరకూ వేచి ఉన్న పోలీసులు ఇప్పుడు కేసుల విషయంలో మరింత వేగం పెంచారు. లిక్కర్ స్కామ్ తో పాటు శాండ్ స్కామ్, బియ్యం అక్రమ రవాణా, భూ కబ్జాలు ఇలా అన్ని వైపుల నుంచి కార్నర్ చేసేలా నరుక్కుంటూ వస్తున్నారు. జగన్ కు కూడా ఈ సంకేతాలు అందడంతోనే ఇటీవల జరిగిన జిల్లా ఇన్ ఛార్జి సమావేశాల్లో ఫ్రీ హ్యాండ్ ఇచ్చారంటున్నారు. వారి ముందు క్యాలెండర్ కూడా పెట్టారంటున్నారు. బూత్ లెవెల్ లో నియామకాలు చేపట్టేందుకు కూడా డెడ్ లైన్ పెట్టారని, తాను బయట ఉండే అవకాశంలేదని తెలుసుకుని జగన్ ఈ రకమైన డెసిషన్ తీసుకున్నారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

## అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుంది..

-మొదటిపేజీ తరువాయి



భారతదేశం, శ్రీలంక ప్రభుత్వాలు పరస్పర సహకార స్ఫూర్తితో ఈ సమస్యలను పరిష్కరించడానికి నిర్మాణాత్మక చర్చలు చేయడం అత్యవసరమని భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం అన్నారు. ఇరువైపులా మత్స్యకారుల భద్రత, గౌరవాన్ని నిలబెట్టడానికి నిరంతర ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుంది..**

"కాగా రాజధాని అమరావతి ప్రపంచస్థాయి, సర్వశ్రేష్ఠ రాజధానిగా నిలుస్తుంది. కేవలం ఆర్కిటెక్చర్, కాంక్రీట్ జంగిల్‌లా కాకుండా... జవాబుదారీతనానికి, న్యాయానికి, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని మోదీ కలిసి అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతారు. మన యువత ఉద్యోగాల కోసం బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా... అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుంది"... అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు, జగన్ హయాంలో వారు ఎదుర్కొన్న కష్టాలను ప్రస్తావిస్తూ ఉద్వేగంగా ప్రసంగించారు.

**నాడు చెప్పాం.. నేడు చేస్తున్నాం...**

అప్పట్లో దివి సీమ తుఫాను వచ్చి అందరి ఆశలు తుడిచిపెట్టినట్లు... గత ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు, అమరావతి భవిష్యత్తును తుడిచిపెట్టింది. అమరావతి అంటే పరదాలు, సెక్షన్ 30, సెక్షన్ 144 మాత్రమే గుర్తుకు వచ్చేలా చేసింది. రాజధాని కోసం 34వేల ఎకరాలు ఇచ్చిన 29వేల పైచిలుకు రైతులు గత ఐదేళ్లు నలిగిపోయారు. రోడ్ల మీదకు వచ్చారు. ముళ్ల కంచెల మధ్య కూర్చున్నారు. లాఠీ దెబ్బలు తిన్నారు. కేసులు ఎదుర్కొన్నారు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి సమయంలో... తమ కన్నీళ్లు తుడిచే వారు ఉన్నారా... మా కష్టాలు ప్రధాని మోదీకి తెలుస్తాయా అని నన్ను అప్పట్లో అడిగారు. మోదీకి తెలియకుండా ఏదీ ఉండదు... అమరావతే శాశ్వత రాజధానిగా ఉంటుందని ఆనాడే మాట ఇచ్చాం. గత ప్రభుత్వం ఈ త్యాగాన్ని అవమానించిందని పవన్ కల్యాణ్ అన్నారు.

## రైతులకు అండగా వైసీపీ

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు.



"కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలి. అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించండి.. వారికి ధైర్యం చెప్పండి. రాష్ట్రంలో పలుచోట్ల ధాన్యం తడిసిపోయింది. అనేక ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఖరీఫ్‌లో ప్రతికూల వాతావరణం, కనీస మద్దతు ధరలు లభించక ధాన్య రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ రబీ సీజన్‌లో కూడా కష్టాలు పడటం ఆవేదన కలిగిస్తోంది. వర్షాలు కురుస్తాయన్న సమాచారం ముందస్తుగానే ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. కళ్లాల్లో, పొలాల్లో రైతులవద్దనున్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తీవ్ర నిర్లక్ష్యం కనబరిచింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా పలు చోట్ల ప్రభుత్వం ధాన్యాన్ని సరిగ్గా సేకరించడంలేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు అకాల వర్షాలవల్ల మరింతగా నష్టపోతున్నారు. యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉంది. పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలి. రైతులకు బాసటగా నిలవాలి. రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి అని కేడర్‌కు వైఎస్ జగన్ సూచించారు.

## ఉపాధి అవకాశాలే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

అందుపుచ్చుకునేందుకు ప్రతిభావంతులైన బృందాలను తయారు చేయడమే ఈ ఒప్పందం లక్ష్యం. దీని ప్రకారం ప్రభుత్వ ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు, ఎన్ఏసీ శిక్షణా కేంద్రాల్లో 20 అధునాతన ట్రైనింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయనున్నారు.

పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి ప్రమాణాలతో 9వేల మంది యువతకు శిక్షణ ఇస్తారు. శిక్షణా పరికరాలు, వినియోగ వస్తువులు, డిజిటల్ సామగ్రి కోసం ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ సుమారు రూ.5 కోట్లు ఖర్చుచేయనుంది. మంగళగిరిలో రూ.15 కోట్లతో ఎలక్ట్రిక్ సెంటర్ ఏర్పాటుకు ష్నైడర్ అంగీకారం తెలిపింది. అంతేకాకుండా అనంతపురంలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ష్నైడర్ ఎలక్ట్రిక్ మోడ్రన్ పవర్ ఆప్టిమైజేషన్ పైలట్ ప్రాజెక్టు చేపట్టనుంది. మరోవైపు అడ్వాన్స్‌డ్ కోర్సుల్లో శిక్షణ కోసం ఒరాకిల్‌తో ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఒరాకిల్ మై లెర్న్ ప్లాట్‌ఫామ్ ద్వారా మూడేళ్లలో 4లక్షల మందికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈమేరకు మంత్రి లోకేశ్ సమక్షంలో ఒరాకిల్, ఏపీఎస్ఎస్‌డీసీ మధ్య ఎంవోయూ కుదిరింది.

## సూపర్ సిక్స్ అమలు ఎప్పుడు

-మొదటిపేజీ తరువాయి


దక్కడం లేదన్న అభిప్రాయం బలంగా ఏర్పడింది. జనసేనలో చేరితే అక్కడ పవన్ కల్యాణ్ వద్దకు వెళ్లాలంటే ముందు చాలా మంది నేతలను దాటుకుని వెళ్లాల్సి ఉంటుందని, కండువా కప్పే సమయంలో తప్ప మరోసారి ఆయనను కలిసే అవకాశముండదని అర్థమయింది. వైసీపీలో జగన్ తరహాలోనే ఇక్కడ కూడా ఉండటంతో రెండింటికీ పెద్ద తేడా ఏముందన్న ప్రశ్న అందరిలోనూ కలుగుతుంది. తోట త్రిమూర్తులు వంటి వారు కూడా జనసేనలోకి వస్తారని, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి పెద్దయెత్తున నేతలు వచ్చి చేరిపోతారన్న ప్రచారం చివరకు ప్రచారానికే పరిమితమయింది ఆసక్తి చూపని పవన్... కానీ చేరికలకు పవన్ కల్యాణ్ పెద్దగా ఆసక్తి కనపర్చడం లేదని తెలిసింది. నేతలు ఎక్కువయ్యే కొద్దీ అనవసర టెన్షన్ తప్ప మరొకటి ఉండదని భావించి పవన్ కల్యాణ్ చేరికలకు సుముఖంగా లేరంటున్నారు. ప్రస్తుతం సాఫీగా సాగుతున్న పార్టీలో కొత్త వారిని చేర్చుకుని తలనొప్పులు తెచ్చుకోవడం ఎందుకని ఆయన ఆలోచన చేస్తున్నారని అంటున్నారు. విశాఖ నేత అవంతి శ్రీనివాస్ జనసేనలో చేరేందుకే వైసీపీకి రాజీనామా చేసినప్పటికీ పవన్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో ఆయన టీడీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. ఇలా అనేక మంది నేతలు ప్రయత్నించినప్పటికీ పవన్ కల్యాణ్ రెడ్ సిగ్నల్ వేయడంతోనే వారు ప్రస్తుతం వైసీపీలో కొనసాగుతున్నారని కూడా అంటున్నారు. రొకవైపు కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకూ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి బయలుదేరిందని, కేవలం అమరావతి మీదనే ఫోకస్ పెట్టడం, రాజధాని నిర్మాణానికే నిధులు కేటాయించడం, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని, అందుకే జనసేన, టీడీపీలో చేరడం కంటే వైసీపీలో కొనసాగడమే మంచిదన్న ఆలోచనలో కూడా కొందరు ఉన్నారు. నేతలు అన్ని లెక్కలు వేసుకున్న తర్వాత ఇతర పార్టీలో చేరడం కంటే ఉన్న పార్టీలోనే ఉండి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవచ్చున్న భావనలో ఉన్నారని చెబుతున్నారు. మొత్తం మీద జనసేనలో చేరికలు లేవని అంటున్నారు. మరి ఏది నిజమనేది చూడాలి

## సంపాదకీయం

# కులగణన ఆవశ్యకత, సవాళ్లు

భారత దేశంలో కులగణన ఎప్పుడూ ఒక వేడి చర్చనీయాంశంగానే కొనసాగుతోంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత దేశంలో అన్ని కులాల సమగ్ర గణన జరగలేదు. 1951 నుండి 2011 వరకు జరిగిన జనాభా లెక్కలలో కేవలం షెడ్యూల్డ్ కులాలు, తెగల గణాంకాలను మాత్రమే సేకరించి ప్రచురించారు. ఇతర కులాల సమగ్ర గణన ఇప్పటి వరకు జరగలేదు. అయితే 2011లో సామాజిక, -ఆర్థిక కులగణన జరిగింది కానీ దాని ఫలితాలు ఇంకా అధికారికంగా విడుదల కాలేదు. ఇప్పుడు 2025లో జరగబోయే జనాభా లెక్కల్లో కులగణన ఉంటుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం ఈ అంశానికి మళ్లీ ప్రాధాన్యం సంతరించుకుంది. కులగణన ప్రాముఖ్యతను ఎవరూ కాదనలేరు. ఇది ముఖ్యంగా సామాజిక న్యాయం, సమానత్వం సాధించే దిశలో ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుంది. ప్రస్తుతం విద్య, ఉద్యోగ రంగాల్లో అమలవుతున్న రిజర్వేషన్ల విధానం పాత జనాభా అంచనాలపై ఆధారపడి ఉంది. కులగణన ద్వారా ప్రతి కులం ఖచ్చితమైన జనాభా సంఖ్య తెలుస్తుంది. ఈ సమాచారం ఆధారంగా రిజర్వేషన్ల విధానాన్ని మరింత సమర్థవంతంగా, న్యాయంగా పునఃపరిశీలించే అవకాశం ఉంటుంది. ఏయే కులాలకు ఎంత ప్రాతినిధ్యం అవసరమో గుర్తించి ప్రస్తుతం సమాజంలో నెలకొన్న అసమానతలను తగ్గించవచ్చు. అంతేకాకుండా కులగణన వివిధ కులాల సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిగతులపై సమగ్రమైన సమాచారాన్ని అందిస్తుంది. ఈ డేటా ఆధారంగా ప్రభుత్వం ప్రతి కులం ప్రత్యేక అవసరాలను గుర్తించి వారికి లక్షిత అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు రూపొందించవచ్చు. విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి కీలక రంగాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన కులాలను గుర్తించడం సులభమవుతుంది. ఇది వెనుకబడిన వర్గాల అభివృద్ధికి మరింత దోహదపడుతుంది. కులగణన వెనుకబడిన కులాల వాస్తవ పరిస్థితిని సమాజానికి తెలియజేస్తుంది. ఇది సమాజంలో వారి స్థానాన్ని మెరుగుపరచడానికి, వారు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి, వారి సాధికారతను పెంపొందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఒక బలమైన పునాదిని అందిస్తుంది. చారిత్రక అన్యాయాలను సరిదిద్దడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణించవచ్చు. వనరుల కేటాయింపులో కూడా కులగణన కీలకపాత్ర పోషిస్తుంది. వివిధ కులాల జనాభా నిష్పత్తి, వారి అవసరాలపై ఖచ్చితమైన సమాచారం ఉంటే ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి రంగాలకు నిధులను మరింత సమర్థవంతంగా కేటాయించగలదు. ఇది ప్రాంతీయంగా కులాల వారీగా ఉన్న అభివృద్ధి అంతరాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కులగణన డేటా సామాజిక శాస్త్రవేత్తలు, ఆర్థికవేత్తలు, ఇతర పరిశోధకులకు కుల వ్యవస్థ డైనమిక్స్‌ను అధ్యయనం చేయడానికి, వివక్ష మూలాలను గుర్తించడానికి సమర్థవంతమైన పరిష్కారాలను సూచించడానికి, ఒక విలువైన వనరుగా ఉపయోగపడుతుంది. ఇది విధాన రూపకర్తలకు ఆధారిత నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది. భారత దేశం విశాల జనాభా, భౌగోళిక వైవిధ్యం కారణంగా సమగ్రమైన కులగణన నిర్వహించడం ఒక పెద్ద సవాలు. దేశంలో వేల సంఖ్యలో కులాలు, ఉపకులాలు ఉన్నాయి. వాటిని ఖచ్చితంగా వర్గీకరించడం ఒక పెద్ద సమస్య. ఒకే పేరుతో వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు సామాజిక స్థానాలు కలిగిన కులాలు ఉండవచ్చు. దీనికి స్పష్టమైన, ప్రామాణికమైన వర్గీకరణ మార్గదర్శకాలను అభివృద్ధి చేయడం అవసరం. భాషా, ప్రాంతీయ వైవిధ్యాలను పరిగణనలోకి తీసుకోవాలి. అవసరమైతే సాంకేతికతను ఉపయోగించి డేటాను విశ్లేషించాలి, నిపుణుల సలహాలు తీసుకోవాలి. కాలక్రమేణా వ్యక్తులు, సమూహాలు తమ కుల గుర్తింపును మార్చుకునే అవకాశం ఉంది. రిజర్వేషన్ల కోసం లేదా సామాజిక ఉన్నతి కోసం ఇలా జరగవచ్చు. ఈ సమస్యను అధిగమించడానికి ప్రజల నుండి నేరుగా వారి కుల వివరాలను అడగడం, స్వీయ గుర్తింపును ప్రామాణికంగా తీసుకోవడం ఉత్తమం. డేటా సేకరణలో పక్షపాతం కూడా ఒక ముఖ్యమైన సవాలు. గణన సిబ్బంది వారి వ్యక్తిగత నమ్మకాలు లేదా అంచనాల ఆధారంగా తప్పుగా డేటా నమోదు చేసే అవకాశం ఉంది. దీనిని నివారించడానికి సిబ్బందికి కులం సున్నితత్వాన్ని ఖచ్చితమైన డేటా సేకరణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ సమగ్రమైన శిక్షణ ఇవ్వాలి. పర్యవేక్షణ యంత్రాంగాన్ని బలోపేతం చేయాలి, యాదృచ్ఛిక తనిఖీలు నిర్వహించాలి. కులగణన రాజకీయంగా సున్నితమైన అంశం కాబట్టి తప్పుడు సమా చారం ఇవ్వడానికి లేదా డేటాను తారుమారు చేయడానికి ఒత్తిడులు ఉండవచ్చు. డేటా సేకరణ ప్రక్రియను పారదర్శకంగా ఉంచడం, డేటా భద్రత గోప్యతను నిర్ధారించడం చాలా ముఖ్యం. రాజకీయ జోక్యాన్ని నివారించడానికి స్వతంత్ర సంస్థల పర్యవేక్షణను ఏర్పాటు చేయాలి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. దీనిని అధిగమించడానికి ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం, దశలవారీగా గణన నిర్వహించడం, వనరులను తెలివిగా కేటాయించడం అవసరం. ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం కూడా ముఖ్యమైనది. కులగణన ఉద్దేశం, దాని సంభావ్య ఉపయోగాల గురించి ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడం వల్ల వారు తప్పుడు సమాచారం ఇవ్వవచ్చు లేదా సహకరించకపోవచ్చు. దీనిని అధిగమించడానికి విస్తృతమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి. మీడియా ప్రజా నాయకుల సహకారం తీసుకోవడం కూడా ఉపయోగపడుతుంది. చివరగా సేకరించిన కులాల డేటా గోప్యత, భద్రతను నిర్ధారించడం చాలా ముఖ్యం. డేటా లీక్ కావడం లేదా దుర్వినియోగం కావడం జరిగితే తీవ్రమైన పరిణామాలు ఉండవచ్చు. డేటా నిల్వ, నిర్వహణ కోసం కఠినమైన భద్రతా ప్రోటో కాల్‌లను అనుసరించాలి అధునాతన సాంకేతికతలను ఉపయోగించాలి. కులగణన సఫలం కావాలంటే అనేక జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. స్పష్టమైన లక్ష్యాలు, పరిధిని నిర్దేశించడం, సమగ్రమైన ప్రణాళిక వ్యూహం రూపొందించడం, ఖచ్చితమైన వర్గీకరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం, సమర్థవంతమైన శిక్షణ ఇవ్వడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, పారదర్శకత పాటించడం, డేటా గోప్యతను నిర్ధారించడం, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, రాజకీయ జోక్యాన్ని నివారించడం, నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం, క్రమానుగత పర్యవేక్షణ చేయడం వంటి చర్యలు తీసుకోవాలి. ఈ జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కులగణన మరింత విజయవంతం కాగలదు. సామాజిక న్యాయం సమానత్వం సాధనలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

# సరస్వతీ ప్రియ పుత్రుడు




పింగళి నాగేంద్రరావు ... తెలుగు సినిమా రంగంతో విడదీయరాని బంధం, సంబంధం అనుబంధం ఉన్న గొప్ప రచయిత. తెలుగు సినిమా రచయిత మాత్రమే కాదు. పాత్రికేయుడు, నాటక రచయిత కూడా. కృష్ణా పత్రిక, శారద పత్రికల్లో ఆయన ఉపసంపాదకుడుగా పనిచేసారు. వింధ్య రాణి, నా రాజు, జేబున్నీసా, మేవాడు రాజ్య పతనం, క్షాత్ర హిందు, నా కుటుంబం, గమ్మత్తు చావు తదితర నాటకాలు ఆయన రాసినవే. అయన ఒక రచయితగా తెలుగు సినీ రంగానికి చేసిన సేవ మరిచి పోలేనిది. సినిమా సంభాషణలలో కొత్త హాస్య పదాలు సినిమాలలో కొత్త పాత్రలు సృష్టించి మరెన్నో ప్రయోగాలు చేసి సినీ సాహిత్య స్వరూపాన్ని మార్చివేసిన సినీ సరస్వతీ పుత్రుడు. జానపదమైనా, పౌరాణికమైనా, సాంఘికమైనా జానపదులు సైతం మెచ్చే సరళ భాషను ఉపయోగించిన సినీ ఆదికవి. "సాహసం శాయరా డింభకా", "చూపులు కలిసిన శుభవేళ", "లాహిరి లాహిరి లాహిరిలో", "అహ నా పెళ్ళంట" వంటి సినిమాల పేర్లు పింగళి పాటల్లోనుంచి తీసుకున్నవే. 1939లో తీసిన గుణ సుందరి సినిమాలో పింగళి రాసిన 'శ్రీతులసి ప్రియతులసి జయమునీయవే' పాట నేటికీ మంగళ హారతి గా పాడుకోవడం వింటూనే ఉన్నాం. పింగళి నాగేంద్రరావు 29 డిసెంబరు 1901న శ్రీకాకుళం జిల్లా రాజాం పట్టణంలో జన్మించారు. నాగేంద్రరావు తండ్రి గోపాలకృష్ణయ్య, తల్లి మహాలక్ష్మమ్మ. పింగళి బాల్యం, విద్యాభ్యాసం మచిలీపట్నంలోనే జరిగింది. పింగళి చిన్నతనంలోనే సాహిత్యంతోబాటు వృత్తి విద్యలను కూడా అధ్యయనం చేశారు. పింగళి లోని సాహిత్య పిపాసను గమనించిన భోగరాజు పట్టాభి సీతారామయ్య, మట్నూరి కృష్ణారావు పింగళిని ప్రోత్సహించారు. 1917లో పింగళి మెకానికల్ ఇంజనీరింగ్ లో డిప్లొమా తీసుకున్నారు. తరవాత మచిలీపట్నంలోనే కొంతకాలం ఉపాధ్యాయునిగా పనిచేశారు. 1918లో ఖరగ్పూర్ రైల్వే వర్క్ షాపులో అప్రంటీసుగా చేరారు. ప్రముఖ యోగా గురువు బులుసు రామజోగారావు ఉపన్యాసాలకు ప్రభావితుడై 1920లో రైల్వే ఉద్యోగానికి రాజీనామా చేసి పింగళి జాతీయోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ఆయన దివ్యజ్ఞాన సమాజం (థియోసాఫికల్ సొసైటీ) సభ్యుడిగా నమోదై ఉత్తర భారత దేశ మంతా పర్యటించి సబర్మతీ ఆశ్రమంలోచేరి బ్రహ్మచర్యం పాటించాలని నిర్ణయించుకుని జీవితాంతం బ్రహ్మచారిగా వుండిపోయారు. కొంతకాలం కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరించారు. అప్పుడే 'జన్మభూమి' అనే దేశభక్తి పద్యకావ్యాన్ని రచించారు. ఫలితంగా బ్రిటీష్ ప్రభుత్వాధికారులకు ఆగ్రహానికి గురై, పింగళి జైలు పాలు కావాల్సి వచ్చింది. విడుదలయ్యాక పట్టాభి సీతారామయ్య సలహా మేరకు 1923లో 'శారద' అనే పత్రికకు సహసంపాదకుడుగా చేరి తన సాహిత్య రచనా వ్యాసంగం మీద దృష్టి సారించారు. అదే సమయంలో బెంగాలి నాటకకర్త డి.ఎల్.రాయ్ రచించిన 'మేవార్ పతన్', 'పాషాణి' నాటకాలను తెలుగులోకి అనువదించారు. అనువాద నాటకాలు కృష్ణాపత్రికలో ధారావాహికలుగా వెలువడ్డాయి. అదే స్ఫూర్తితో 'జేబున్నీసా', 'వింధ్యరాణి', 'నారాజు', 'క్షాత్రహిందూ', 'ఒకే కుటుంబం' వంటి నాటకాలను రాసి నాటక రచయితగా మంచి పేరు సంపాదించారు. వాటిలో 'ఒకే కుటుంబం' నాటక రచనకు 1939లో నవ్యసాహితి సమితి సంస్థ ఉత్తమ నాటక రచనా బహుమతిని ప్రదానం చేసింది. విజయా సంస్థకు ఇరవై సంవత్సరాల సుదీర్ఘకాలం ఆస్థాన కవిగా భాసిల్లిన సాహిత్య వేత్త పింగళి. 1955 లో మిస్సమ్మలో లీల పాడిన రావోయి చందమామ మా వింత గాథ వినుమా, ఏమిటో ఈ మాయ ఓ చల్లని రాజా వెన్నెల రాజా అనే పాటలు ఇప్పటికీ బహుళ వ్యాప్తంగా ఉన్నాయి. మిస్సమ్మ పాత్రకోసం పింగళి ఆత్మాభిమానం, పెంకితనం, తలబిరుసుతనంతో కూడిన సంభాషణలు రచించారు. పాండవుల వేషాలకు తగిన వారు దొరక లేదని, పాండవుల ప్రస్తావన అడుగడునా వస్తూనేవున్నా వారు తెరమీద కనపడకుండా పింగళి చిత్రకథను రూపొందించి హిట్ చేసిన పౌరాణిక సినిమా 'మాయాబజార్'. భారతీయ సినీ స్వర్ణోత్సవం సందర్భంగా సి ఎన్ ఎన్, ఐ బి ఎన్ సంస్థ వంద ఆల్ టైం గ్రేట్ భారతీయ సినిమాల గుర్తింపుకోసం సర్వే నిర్వహిస్తే, మాయాబజార్ సినిమా ప్రథమ స్థానంలో నిలిచింది. ఘటోత్కచ రాక్షస గణం లోని గురువు పేరును చినమయ అని నామకరణం చేశాడు. పింగళి... "మాయ" తెలుగు పదానికి 'బజార్' అనే ఉర్దూ పదం చేర్చి పౌరాణిక చిత్రానికి మకుటంగా పెట్టడం, ఎక్కడా 'బజార్' అనే పదాన్ని చిత్రంలో రానీయకుండా జాగ్రత్తపడడం పింగళి రచనా సామర్థ్యానికి ఉదాహరణ. ఈ సినిమా అద్భుత విజయాలను నమోదు చేసిన విషయం అవగతమే. ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో యేకకాలంలో నిర్మించిన సంగతి కూడా తెలిసిందే. ఈ సినిమాలో సత్యపీఠం, ప్రియదర్శిని, తస్మదీయులు, దుష్టచతుష్టయము, జియ్యా, వీరతాళ్ళు, రత్నగింబళి, గిల్పం, శాకంబరీ దేవి ప్రసాదం వంటి కొత్త పదాలను పింగళి ప్రవేశపెట్టారు. 'ఎవరూ కనిపెట్టకుండా మాటలెలా పుడతాయి' అంటుండే వారు. 'రసపట్టులో తర్కం కూడదు', 'భలే మామా భలే', 'ఇదే మన తక్షణ కర్తవ్యము' వంటి మాటల్ని కూడా ప్రయోగాత్మకంగా వాడగా, నేటికీ అవి వాడుకలో వుండటం విశేషం.. 1958లో పింగళి నాగేంద్రరావు జయంతి సంస్థ కె.వి.రెడ్డి దర్శకత్వంలో నిర్మించిన 'పెళ్లినాటి ప్రమాణాలు' చిత్రానికి, 1960 లో సారణీ వారి 'మహాకవి కాళిదాసు' సినిమాకి కథ, మాటలు, పాటలు సమకూర్చారు. 1959లో విజయావారి 'అప్పుచేసి పప్పుకూడు' సాంఘిక కామెడీ చిత్రానికి పాటలు మాత్రం రాశారు. 'మహాకవి కాళిదాసు' చిత్రం జాతీయ స్థాయిలో ఉత్తమ చిత్రంగా రజత పతాకాన్ని పొందింది. తమిళంలోని 'జగదల్ ప్రతాపన్' చిత్రాన్ని స్ఫూర్తిగా తీసుకొని విజయా సంస్థ 1961లో 'జగదేకవీరుని కథ' అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ చిత్రంలో పౌరాణిక అంశాలను మేళవిస్తూ పింగళి ఈ చిత్రానికి నవరస భరితంగా రచన చేశారు..1962లోనే బి.ఎస్. రంగా నిర్మించిన 'మహామంత్రి తిమ్మరుసు' చిత్రానికి కథ, మాటలు పాటలు పింగళి సమకూర్చారు. ఈ చిత్రానికి జాతీయ స్థాయిలో రాష్ట్రపతి రజత పతకం దక్కింది. గుమ్మడి చలనచిత్ర జీవితంలో ఈ చిత్రం ఒక కలికి తురాయి. 1963లో కె.వి.రెడ్డి జయంతి పిక్చర్స్ బ్యానర్ మీద 'శ్రీకృష్ణార్జున యుద్ధం' చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి కథ, మాటలు, పాటలు పింగళి సమకూర్చారు. అర్జునుడు వేసే వేషానికి సరదాగా 'అజిభీదఫపా స్వాములు' అని అర్జునుని వివిధ నామాలను గుర్తుచేస్తూ పేరు పెట్టారు పింగళి. 'సి.ఐ.డి' (1965), రాజకోట రహస్యం' (1971) చిత్రానికి, 'శ్రీకృష్ణసత్య' (1971) చిత్రానికి పింగళి మాటలు, పాటలు సమకూర్చారు. ఎన్ టి ఆర్ 1977లో నిర్మించిన 'చాణక్య చంద్రగుప్త' సినిమాకు చివరి సారిగా పింగళి కథ, మాటలు సమకూర్చాడు. పింగళి నాగేంద్రరావు 1971 మే 6న కన్నుమూశారు.

# జంతువుల హక్కులను పరిరక్షించాలి

మానవులకు పెంపుడు జంతువులు ఎన్నో ప్రయోజనాలు చేకూరుస్తున్నాయి. కొద్దిపాటి ప్రేమాభిమానాలకు, సంరక్షణకే పెంపుడు జంతువులు ప్రేమను, విశ్వాసాన్నీ కలిగి ఉంటాయి. పెంచే వారినే సర్వస్వంగా భావిస్తాయి. అవి మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలుగజేస్తు, కుటుంబంలో సభ్యులుగా మారి చేదోడువాదోడుగా నిలుస్తున్నాయి.ఒక రకంగా వ్యా యామాన్ని, ఆరోగ్యాన్నీ ప్రసాదిస్తున్నాయి.భారత రాజ్యాంగపు 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛ, జీవన హక్కులను ధృవపరుస్తున్నది. భారత పౌరులకు జంతువులను పెంచి పోషించే హక్కును ఈ అధికరణం దృవపరుస్తున్నది. జంతువు లపట్ల జాలి, పరితాపములను చూపాలని భారత రాజ్యాంగం 51 ఎ అధికరణం పౌరుల ప్రాథమిక బాధ్యతలను నిర్వచిస్తున్నది. కుక్క, పిల్లి, చేపలు, పక్షులు - ఏవైనా మనం పెంచే మూగజీవాలను ప్రేమగా చూసుకోవాలి. వాటికి అధికంగా స్వేచ్ఛ కల్పించాలి. విశాలమయిన తిరుగాడే సౌకర్యాన్ని కలిగించాలి. పెంపకంలో జాగ్రత్తలు తీసుకుని, వాటిని సంతోషంగా ఉంచుతూ మచ్చిక చేసుకోవాలి. పెంపుడు జంతువుల నివాస, తిరుగాడే స్థలాలను, ఉపయోగించే వస్తువులను శుభ్రపరచాలి. వాటిని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. జంతువులకు ముందు జాగ్రత్తగా టీకామందులు వేయించడం, నిర్లక్ష్యం వహించక, క్రమం తప్పకుండా వాటిని పశు వైద్యుడి దగ్గరికి తీసుకెళ్ళడం విధిగా చేయాలి. జంతువుల పట్ల ప్రేమ, ముద్దు మురిపాలు పరిమితులు దాటరాదు. కానీ వాటితో మూతులు, ముక్కులు నాకించుకోవడం, అస్తమానం అంటిపెట్టుకుని ఉండడం మంచిది కాదు. కొన్నిచోట్ల పెంపుడు జంతువుల పట్ల ఎలా మసలు కోవాలనే అంశంపై ప్రత్యేకంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే...మాంసం కోసం, వినోదం కోసం కొందరు అనేక రకాలుగా జంతువులకు కష్ట నష్టాలు కలిగిస్తున్నారు. తమ వృత్తులకు, అవసరాలకు జంతు వులను ఉపయోగించు కుంటూ వాటిని హింసిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం, అలాగే కొన్నింటిని పోటీల్లో గెలుపు కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వానిని హింసిస్తున్నారు. జంతు సంక్షేమానికి సంబంధించి 1960లో పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ్యపూర్వకంగా గానీ, నిర్లక్ష్యంగా గానీ బంధించినా, ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబర్ 26 నుంచి ఈ చట్టం అమలులో ఉంది. భారత పార్లమెంటు రూపొందించిన జంతువుల పట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11 (1) నుండి (ఓ), ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం, ఏ జంతువునైనా అవయవమును తొలగించడం లేదా చంపడంవంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిసారు. జంతు రవాణాలో అనవసర హింసకు పాల్పడే వారికి, జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతువుల కాళ్ళు కట్టేసి వాహనాలపై తీసుకువెళ్ళే వారికి రూ 100 లేదా మూడు నెలల కారాగార శిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షా స్మృతి సెక్షను 428 మరియు 429 కింద జంతువులను భయపెట్టడం గాయ పరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షకులను భయ కంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారంటు లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు. జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధి చేయడంతోపాటు జంతువుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మానవ మనుగడకు అనివార్యమైన పలు ప్రాయోజితాలైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధిచేయడం, మానవీయ కోణంలో చూడడం, తగిన స్వేచ్ఛ కల్పించడం అందరి బాధ్యత. జంతువులపట్ల మరింత మానవీయంగా ప్రవర్తించడం, ఈ స్ఫూర్తిని భావితరాలకు తెలియ జేయడం అవసరం, అనివార్యం.

# అస్తమాను తగు జాగ్రత్తలతో జయించవచ్చు !


దీర్ఘకాలిక అసాంక్రమిక లేదా అంటువ్యాధి కాని (నాన్ కమ్యూనికబుల్ డిసీజ్) వ్యాధుల్లో అస్తమా లేదా ఉబ్బసం అతి ప్రధానమైనది. ప్రపంచ్యాప్తంగా సాలీనా 260 మిలియన్ల ప్రజలు ఈ వ్యాధితో బాధపడడం, అందులో 4.5 లక్షల వరకు మరణాలు కూడా సంభవిస్తున్నాయని అంచనా. పిల్లలు, యువతలో కూడా 15 శాతం వరకు నమోదు అవుతున్న అస్తమా వ్యాధి తగు జాగ్రత్తలతో ప్రాణాలను కాపాడుకోవచ్చని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అస్తమా దాడి లేదా అస్తమా అటాక్ జరగడం వల్ల రోగుల్లో నిరాశ, కుటుంబ సభ్యుల్లో ఆందోళనలు పెరగడం, ఆసుపత్రి పాలు కావడం, చివరకు ప్రాణాలు కూడా పోవడం జరగవచ్చు. అల్ప-మధ్య ఆదాయ దేశాల్లో వైద్య సదుపాయాలు కొరవడడం, కార్టికోస్టీరాయిడ్ ఇన్‌హేలర్ ఔషధాల ధరలు అధికంగా ఉండడంతో అస్తమా కారణ మరణాలు 96 శాతం వరకు నమోదు కావడం విచారకరం. భారత్‌లో అత్యధిక ఉబ్బస రోగులు ఉన్నట్లు, మరణాలు కూడా 3.4 కోట్ల వరకు నమోదు అవుతున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. 1998లో "గ్లోబల్ ఇనిషియేటివ్ ఫర్ అస్తమా" చొరవతో మే మాసపు తొలి మంగళ వారం (అనగా 06 మే 2025) రోజున ప్రారంభమైన "ప్రపంచ అస్తమా దినం" ద్వారా ఉబ్బస వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రచారం చేయడం, అస్తమా రోగులకు ఆత్మవిశ్వాసం పెంచడం, కుటుంబాలకు ధైర్యాన్ని అందించడం, ఆధునిక పరిశోధనలతో ఉత్తమ చికిత్స విధానాలను రూపొందించడం లాంటి అంశాల ఎజెండాగా ప్రపంచ ఉబ్బస దినం వేదికలను వాడుకుంటున్నారు. 2025 ప్రపంచ అస్తమా దినం ఇతివృత్తంగా "మేక్ ఇన్‌హేలర్ ట్రీట్‌మెంట్స్ అక్సెసెబుల్ ఫర్ ఆల్" అనబడే అంశాన్ని తీసుకొని విస్తృత అవగాహన కలిపించడం కొనసాగుతున్నది. సరైన ఔషధాలను వాడుతూ ఉబ్బసాన్ని, ఉబ్బస దాడిని అదుపు చేసుకోవచ్చనే ధైర్యాన్ని కల్పించడం ప్రధాన ఉద్దేశంగా తోస్తున్నది. అస్తమాను తగు జాగ్రత్తలతో నిరోధించవచ్చు. కలుషిత గాలి, శీతల గాలులు, పూల సుగంధ పరిమళాలు, దుమ్ము ధూళి, సిగరెట్టు పొగలు, బాణాసంచా కాల్చడం, అగరు వత్తులు పొగలు, ఫేస్ పౌడర్ పీల్చడం, ఎలర్జీకి కారణమయ్యే వాటికి దూరంగా ఉండడం వల్ల ఉబ్బసం వ్యాధి నివారించబడుతుంది లేదా వ్యాధిగ్రస్థుల్లో ఉపశమనం కల్పించబడుతుంది. వీటితో పాటు రోగులకు దూరంగా ఉండడం, శీతల వాతావరణాలకు



దూరంగా ఉండడం, ఇల్లు/ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, అందుబాటులో ఉన్న అన్ని వ్యాధుల కట్టడికి టీకాలను తీసుకోవడం, వైద్యుల సూచనలతో తగు ఔషధాలను విధిగా వాడడం తప్పనిసరిగా చేయడానికి ప్రయత్నించాలి. ప్రపంచవ్యాప్తంగా అస్తమాను తగు జాగ్రత్తలతో నిరోధించడంతో పాటు రోగులకు సరైన సూచనలు చేయడం, అన్ని ప్రాంతాల్లో ఉబ్బస వ్యాధి ఔషధాలను తక్కువ ధరలకే అందుబాటులో ఉంచడం, అస్తమా విద్యను విస్తరించడం, ఉబ్బస రోగులను/పౌర సమాజాన్ని శక్తివంతం చేయడం నేటి కనీస అవసరంగా పేర్కొనబడుతున్నది. అస్తమా మరణాలను తగ్గించడం, అస్తమా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రచారం చేయడం తక్షణ కర్తవ్యంగా ప్రభుత్వాలు, పౌర సమాజం భావించాలి. పేదరికం, అవగాహనలేమి, అపరిశుభ్ర వాతావరణం, పోషకాహారం కొరవడడం, ఔషధాలు తీసుకోకపోవడం, వైద్య సదుపాయాల కొరత లాంటివి అస్తమాను ప్రాణాంతక వ్యాధిగా మార్చుతున్నాయి. మన ఊరు వాడల్లో అస్తమా రోగులు ఉన్నట్లయితే తగు జాగ్రత్త సూచించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యాన్ని వివరించడం మనందరి కనీస బాధ్యత.

# అధికార పార్టీ నాయకులుకు కాసుల పంట



**ఉపాధి హామీ పథకంను నాయకులకు ఉపాధిగా చేసిన కూటమి**

**250 కోట్లు రూపాయలు దోపిడికి పక్కా వ్యూహం వేసిన కూటమి నాయకులు**

**కలెక్టర్ కు పిర్యాదు చేసిన సువ్వారి గాంధీ**

**శ్రీకాకుళం , ప్రజా జ్యోతి న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో వలసల నివారణే ధ్యేయంగా అమలులోకి తెచ్చిన ఉపాధి హామీ పథకాన్ని అధికార పార్టీ నేతలకు ఉపాధిగా కూటమి ప్రభుత్వం మార్చిందని ఆమదాలవలస నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి సువ్వారి గాంధీ ఆరోపించారు. శ్రీకాకుళం జిల్లా పరిషత్ కార్యలయం లో జరిగిన గ్రీవెన్స్ లో పలు సమస్యలు పై జిల్లా కలెక్టర్ ని ఆయన కలిసి పిర్యాదు చేశారు. ఆమదాలవలస నియోజకవర్గం లో సుమారు 250 కోట్లు విలువ చేసే ఎన్.ఆర్.జి.ఈ.ఎస్





మెటీరియల్ పనులును గ్రామ పంచాయితీ లను పక్కన పెట్టి నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీ నాయకులతో పనులను చేయడం పై సువ్వారి గాంధీ తీవ్ర అభ్యంతరం తెలియజేశారు. ఈ పనులుకు వెంటనే నిలుపుదల చేసి సంబందించిన అధికారులు పై తక్షణమే చర్యలు తీసుకొని తదుపరి గ్రామ పంచాయతీ లు ద్వారా పనులను చేసేలా చేయాలని కోరారు. నియోజకవర్గం పరిధిలో అలికాం- బత్తిలి రోడ్డు నుండి మతలబు పేట వెళ్లే రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. బూర్జ మండలంలో అల్లిన -మదనాపురం మధ్య , అల్లిన - బూర్జ మధ్య నిర్మాణం చేస్తున్న రోడ్లు సాంకేతిపరమైన అంశాలు పరిగణలో తీసుకోవాలని తెలిపారు. పొందూరు మండలం బాణాం పంచాయతీ బాపిరాజు పేట గ్రామంలో దొంగ సర్టిఫికెట్ తో అంగన్వాడి ఆయా ఉద్యోగం పొందిన వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పొందూరు మండలం మొదలవలస గ్రామపంచాయతీ లో గ్రామసభ తీర్మానానికి వ్యతిరేకంగా ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులు చేయుటకు వెండర్ ఐడి క్రియేట్ చేసి ఎంపీడీఓ కు ఇచ్చిన లేఖ రద్దు చేయాలని, చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న పంచాయతీ కార్యదర్శి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి పేర్కొన్నారు.

# అన్నవరం సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవాలు

**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానం మే 7 తారీఖు నుండి 13వ తారీకు వరకు జరిగే సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం గురించి ఈవో వీర్ల సుబ్బారావు సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు అన్నవరం సత్యనారాయణ స్వామి కళ్యాణోత్సవాలకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

మే 7 నుంచి 13 వరకు జరగనున్న ఈ ఉత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లు ఇవే.. ఏటా వైశాఖ శుద్ధ దశమి నుంచి వైశాఖ బహుళ పాడ్యమి వరకు శ్రీ అనంతలక్ష్మి సత్యదేవుని దివ్య కళ్యాణ మహోత్సవములు అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడును. ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు కు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సత్యనారాయణస్వామివారు బ్రహ్మోత్సవాలకు భారీగా భక్తులు తరలి వస్తారు, ప్రజా ప్రతినిధులు కూడా భారీగా హాజరయ్యే అవకాశం ఉన్నందున ముందస్తుగా ఏ ఏ ఏర్పాట్లు చేయాలని అంశాల జాబితా సిద్ధం చేశారు. మే 7 నుంచి 13 వరకు జరగనున్న సత్యదేవుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా మే 8 రాత్రి 9:30 గంటలకు సత్యదేవుని కళ్యాణం నిర్వహిస్తారు. భారీగా తరలివచ్చే భక్తులకు మంచినీళ్లు ఉచిత అన్నదానం ఉచిత పలహారం పంపిణీ చేయాలని నిర్ణయించారు. కళ్యాణం లో పాల్గొనే భక్తులకు ఉచిత ప్రసాదం తలంబ్రాలు రెండు మూడు చోట్ల పంపిణీ చేసేలా ఏర్పాటు చేస్తున్నారు. భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున వారిని నియంత్రించేందుకు 500 మంది



పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. కళ్యాణోత్సవం జరిగే రోజున మే 8న చిన్న,ద్విచక్ర వాహనాలు మినహా మిగిలిన వాహనాలను కొండకిందే నిలిపివేయాలని నిర్ణయించారు. కొండ దిగువ నుంచి భక్తులను కొండపైకి తరలించేందుకు 20 బస్సులు అందుబాటులో ఉండనున్నాయి. తూర్పు, పశ్చిమ రాజగోపురాల పరిచరాల్లో పార్కింగ్ స్థలాల వద్ద భక్తులు సౌకర్యార్థం మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నారు. పరిసరాల పరిశుభ్రత కోసం భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకుని అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమిస్తున్నారు. బ్రహ్మోత్సవాలు జరిగే ఏడు రోజులు పాటు దేవస్థానానికి నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోరున్నారు. మే 13 న సత్యనారాయణ స్వామి వారి పుష్ప యాగం నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మే 7 నుంచి 11 వరకు సత్యదేవుని వివిధ వాహనాల్లో కొండ దిగువన ఊరేగిస్తారు. కోటి 8 లక్షలతో రూపొందించిన టేకు రథం ఈ రథంపై స్వామి అమ్మవార్లను ఊరేగిస్తారు. రథోత్సవంలో భారీగా భక్తులు పాల్గొని రథాన్నీ లాగేందుకు భక్తులు పోటీ పడతారు.. ఈ సందర్భంగా తొక్కిసలాట జరిగే ప్రమాదం లేకుండా అదనపు బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

# 9న అనంత జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

**11 గంటల నుంచి 1 గంట వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన**

**సీఎం జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి**

**రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

**అనంతపురం, మే 05 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఈనెల 9వ తేదీన అనంతపురం జిల్లాలో ఉంటుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన నేపథ్యంలో ఉరవకొండ పట్టణం %ు% చిన్నముష్టూరు గ్రామం పరిధిలో మరియు వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్దనున్న హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వద్ద మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రధానంగా హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని పెంచుతూ వెడల్పు చేసే పనులను అన్నింటిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఒకసారి పరిశీలిస్తారన్నారు. ఇప్పటిదాకా హంద్రీనీవాకు బడ్జెట్ కేటాయింపులు చేశామని, కాలువ వెడల్పు పనులు ప్రారంభమయ్యా యని, దాదాపు ఇప్పటికే 50, 60 శాతం పనులు పురోగతిలో కనిపిస్తున్నా యన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చి ఎప్పటిలోపు పనులు పూర్తి చేయాలి, అనుకున్న ప్రణాళిక ప్రకారం పనులు జరుగుతున్నాయా లేదా అనేది పరిశీలించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటన కోసం సీఎం వస్తున్నారన్నా రు. అనంతపురం జిల్లా పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉన్న ప్రత్యేక శ్రద్ధ ఈరోజు కళ్ళ ముందు కనిపిస్తోందన్నారు. ప్రభుత్వంలోకి వచ్చిన సంవత్సరంలోపే ఈ జిల్లాకు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం, కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా పనులను శరవేగంగా పరుగులు పెట్టించడం, ఆ పనులు కూడా జూలై 10వ తేదీలోపు పూర్తి కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి గడువు పెట్టడం జరిగిందన్నా రు. ఇప్పుడు వస్తున్న నీటికి రెట్టింపు తీసుకొచ్చే విధంగా హంద్రీనీవా కాలవను తయారు చేస్తున్నామన్నారు. ఎక్కడ స్ట్రక్చర్ లు కట్టకుండా చిన్న చిన్న పిల్లకాలువలు తవ్వి కేవలం ఒక పంపుతో పనులు గతంలో హడావిడిగా చేస్తే 2014 - 19 మధ్యలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉమామహేశ్వర రావు ఉన్నప్పుడు మొట్టమొదటిసారి తీసుకువచ్చి ఎక్కడెక్కడ ఎంత ఖర్చు పెట్టాలి, ఏం వెడల్పు చేయాలి అనేది చూసి ఒక పంపుతో నడిచే దాన్ని ఆరు పంపులకు తీసుకెళ్లిన ఘనత కూడా మాకే దక్కుతుందన్నారు. ఇవాళ ఆరు పంపులను 12 పంపులకు తీసుకెళ్లాలని అనుకుంటున్నామని, 12 పంపులు పనిచేసే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నామ న్నారు. హంద్రీనీవా కాలవ వెడల్పు పనులు పూర్తిస్థాయి లో చేపట్టాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కోసం నాలుగైదు స్థలాలను చూసామని, రాగులపాడు, లత్తవరం, ఛాయాపురం గ్రామాలను పరిశీలిస్తున్నా మని, ఎక్కడ పనులు జరుగుతుంటే అక్కడ ముఖ్యమంత్రి పర్యటించే అవకాశం ఉంటుందని, ఏ గ్రామంవద్ద అయితే పనులు జరుగుతున్నా. యో ఆ గ్రామంలో గ్రామ సభ జరుగుతుందన్నారు. ఆ గ్రామసభలో కేవలం గ్రామస్తులు మాత్రమే పాల్గొంటారని, ఆ గ్రామంలోని మహిళలు, యువకులు, రైతులతో ప్రత్యేకంగా మాట్లాడడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమానికి చాలా తక్కువ సమయం ఉందని, భారతదేశంలో ప్రతిష్టాత్మ కంగా హిందూ పేపర్ వారు బెంగళూరులో ఒక కాంక్లేవ్ ఏర్పాటు చేశారని, మధ్యాహ్నం 02:30 గంటల నుంచి ఆ కాంక్లేవ్ మొదలవుతుంద న్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి జిల్లా పర్యటన ఈనెల 9వ తేదీన 11 గంటల నుంచి 1 గంట వరకు కేవలం రెండు గంటలు మాత్రమే కొనసాగే పరిస్థితి ఉంటుందన్నారు. వస్తూ వస్తూ ఏరియల్ వ్యూ లోనే కాలువ పనులను సీఎం చూసుకుంటూ రావడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో కూడా మళ్లీ ఇక్కడ జరుగుతున్న పనులన్నీ చూసిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి మధ్యాహ్నం 1 గంటకు తిరిగి వెళ్లడం జరుగుతుందని తెలిపారు. పూర్తి వివరాలను కార్యక్రమం ఫైనలైజ్ అయిన తర్వాత తెలియజేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. అంతకుముందు ఉరవకొండ పట్టణం మరియు చిన్నముష్టూరు గ్రామం పరిధిలోని 192 కిలోమీటర్ వద్ద కాలువ వెడల్పు పనులను మంత్రి పరిశీలించారు. మిషనరీ పనులు ఎక్కడెక్కడ జరుగుతున్నాయి అంటూ అధికారులతో మంత్రి ఆరా తీశారు. కాలువ వెడల్పు చేస్తే ఎలా ఉంటుందో తెలిసేలా పనులు చేపట్టాలని, పనులు చేయకముందు ఎలా ఉంటుంది, చేసిన తర్వాత ఎలా ఉంటుంది అనేది తెలిపేలా పనులు ఉండాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్దనున్న హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలిసి మంత్రి పరిశీలించారు. కాలువ వెడల్పు పనులను, హెలిప్యాడ్ ఏర్పాటు, గ్రామసభ నిర్వహించేందుకు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వద్ద స్థలాన్ని మంత్రి పరిశీలించా రు. తదనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలు గ్రామంలో పర్యటించి పలు స్థలాలను, హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, హెచ్ఎన్ఎస్ఎస్ సిఈ నాగరాజు, ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, ఆర్డీఓ ఎస్ఆర్బీఎస్ శ్రీనివాస్, ఆర్%ు%బి ఎస్ఈ రాజగోపాల్, డిఈ కాటమయ్య, తహసీల్దార్లు మహబూబ్ భాష, నరేష్, ఏపీఐడిసి మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉచిత వడుగుల (ఖత్నా) కార్యక్రమాన్ని నిర్వహించిన మైనార్టీ పెద్దలు



బద్వేల్ మే 5 (ప్రజా జ్యోతి న్యూస్) స్థానిక పట్టణంలో సోమవారం నాడు ఫాతిమా మజీద్ మర్కస్ గ్రౌండ్ నందు ముస్లిం మైనార్టీ పెద్దల ఆధ్వర్యంలో మదనపల్లికి చెందిన డాక్టర్ షేక్ మస్తాన్ భాష వారి పర్యవేక్షణలో ఈ సామూహిక ఉచిత వడుగుల (ఖత్నా) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 180 మంది చిన్నారులకు ముస్లిం సంప్రదాయ ప్రకారం వడుగుల (ఖత్నా) కార్యక్రమం నిర్వహించారు. మైనారిటీ పెద్దలందరూ కలిసి చిన్న పిల్లలకు కావలసిన ఉచితంగా మందులు బ్రెడ్ పాల ప్యాకెట్లు వారికి కావలసిన నిత్యవసర వస్తువులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ సోదరుల సాంప్రదాయం ప్రకారం ఆర్థికపరంగా వెనుకబడిన చిన్నపిల్లలకు సౌకర్యవంతంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ సున్తీ కార్యక్రమం చేస్తున్న డాక్టర్ మస్తాన్ భాషను అభినందించారు... ఈ సేవా కార్యక్రమంలో ముస్లిం తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్ భాష. మత పెద్దలు . జనాబ్ నాసర్ సాహెబ్. షేక్ హుస్సేన్ పీర సాహెబ్. షేక్ ముస్తఫా హజరత్. హసన్ భాష. టీచర్ జీలన్ సాహెబ్. ముస్లిం మైనార్టీ నాయకులు నూరుల్లా. షరీఫ్. ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పి చాంద్ బాషా. కౌన్సిలర్ హసన్. తదితరులు పాల్గొన్నారు.

## రాజారావు మాస్టారికి డి.ఇ.వో సత్కారం



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** మండలం పొందూరుకు చెందిన ఉపాధ్యాయుడు వావిలపల్లి రాజారావును జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య సోమవారం సాయంత్రం తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. రాజారావు మాస్టారు విశ్వావసు నామ సంవత్సర రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారం పొందిన నేపథ్యంలో ఆయనను డి.ఇ.వో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లానోబెల్ టీచర్ అసోసియేషన్ అధ్యక్షులు సూర పాపారావు డిటిఎఫ్ సంఘ నాయకులు టి మురళి, పూజారి రాధాకృష్ణ, ఏ మాధవ్,ఏ వేణు బి టి ఏ అమరావతి జిల్లా అధ్యక్షులు ఎన్ లక్ష్మణరావు, విశ్రాంత ఎం.ఇ.వో పి.వి.రామరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య మాట్లాడుతూ ఒక రచయితగా,మంచి ఉపాధ్యాయుడిగా సేవలు అందించి మన జిల్లాకే గర్వకారణంగా నిలిచారు. అందరిలో మంచి స్ఫూర్తిని నింపారు అని కొనియాడారు.

## రైతును ఆదుకోవాలి గ్రీవెన్స్‌లో కలెక్టర్కు వినతిపత్రం...

**అందించిన మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి...**



**బాపట్ల మే 5 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల మాజీ శాసనసభ్యులు మరియు మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి నియోజకవర్గ సమస్యలపై బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ లో కలిశారు రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి రైతులు పండించిన ధాన్యాన్ని రంగు మారిన తడిసిన ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు అలాగే నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లేమని తెలియజేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కోన రఘుపతి మాట్లాడుతూ మాజీ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాల నలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రంగు మారిన తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి రైతుకు అండదండగా వైసిపి ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తీర్చే విషయంలో కొంత జాప్యం జరుగుతుందని ఇలాంటి సమస్యలను పరిశీలించి ప్రజలకు మేలు జరిగేలా చూడాలని కలెక్టర్ కి గ్రీవెన్స్ లో తెలియజేశామని స్థానిక కలెక్టరేట్ కార్యాలయం వెలుపల విలేకరుల సమావేశంలో కోన రఘుపతి చెప్పారు ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండలం ఎంపీపీ వైస్ ఎం పీ పీ పంచాయతీ సర్పంచ్లు ఎంపీటీసీలు వార్డ్ మెంబర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన రథం నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే...



**బాపట్ల మే5( ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల పట్టణం రథం బజార్ లో ఉన్న శ్రీ మత్సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు అనంతరం నూతన రథం పనులను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో రానున్న బాగున్నారా స్వామి తిరుణాల సందర్భంగా త్వరితగతిన స్వామి వారి రథాన్ని పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఈవో ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు

# బెనిఫిట్స్ లేకుండా రిటైర్మెంట్ చేయడం హేయమైన చర్య




**బద్వేల్ మే 5 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలో సోమవారం నాడు మున్సిపల్ ఉద్యోగ కార్మికులు గత సంవత్సరం నిర్వహించిన రాష్ట్రవ్యాప్త 17 రోజుల సమ్మె కాలంలో అంగీకరించిన ఒప్పందాలకు జీవోలు జారీ చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బద్వేలు మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాల హరి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 2023 డిసెంబర్ 26 నుండి 2024 జనవరి 11వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన 17 రోజుల సమ్మె ఫలితంగా ప్రభుత్వం రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరాలకు పెంచుతామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ క్రింద 75 వేల రూపాయలు చెల్లిస్తామని, దహన సంస్కారాల ఆర్థిక సహకారాన్ని 20 వేలు చెల్లిస్తామని, ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచుతామని మరియు తదితర అంశాలపై ఒప్పందాలు కుదుర్చుకొని నేటికీ ఏడాదిన్నర కావస్తున్న నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సమ్మె కాలపు ఒప్పందాల జీవోలను జారీ చేయడంలో నిర్లక్ష్యం వహించడం తగదని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా 60 సంవత్సరాలు నిండాయనే నెపంతో కార్మికులను బలవంతంగా పదవీ విరమణ చేయడం హేయమైనా చర్యని,అలాగే స్థానిక మున్సిపాలిటీలో ప్రతినిత్యం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తూ శ్రమిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికార పాలకవర్గాలు చిత్తశుద్ధి కనపరచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి అధికార,పాలకవర్గాలు కృషి చేయాలని లేని పక్షంలో రాబోవు కాలంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కాలువ నాగేంద్రబాబు, పట్టణ నాయకులు షేక్ మస్తాన్ షరీఫ్,యూనియన్ అధ్యక్షుడు పులి శ్యామ్ ప్రవీణ్, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు,దియ్యాల దేవమ్మ, సహాయ కార్యదర్శులు నాగరపు సత్యరాజు, బద్వేల్ ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు పద్మిశెట్టి రామయ్య,తేళ్ల కిరణ్, పి.పి.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో అసంబద్ధ నిర్ణయాలు తగవు

## ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 257






**మే 5,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** గత ప్రభుత్వం ఆరు రకాల పాఠశాల నెలకొల్పితే ప్రస్తుత ప్రభుత్వం తొమ్మిది రకాల పాఠశాలల ప్రవేశపెట్టి విద్యా వ్యవస్థను గందరగోళంలోకి నెట్టిందని , కొత్త విధానంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనిఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 257తిరుపతి జిల్లా గౌరవ సలహాదారు ఎస్ వెంకట ముని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం జరిగిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో మూడు నాలుగు ఐదు తరగతులను విలీనం చేస్తే ఈ ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ఒకటి రెండు తరగతులను కూడా వి లీనంచేసే ప్రయత్నాలు చేస్తుంది. అదే గ్రామంలో అదనంగా ఫౌండేషన్ పాఠశాల పేరుతో ఒకటి రెండు తరగతుల కోసం ప్రత్యేకంగా బడిని కొనసాగిస్తామని చెప్తుంది. ఇది పూర్తిగా అశాస్త్రీయమైన ధోరణి. దశాబ్దాల నుంచి గ్రామంలో కొనసాగుతూ వస్తున్న ప్రాథమిక పాఠశాల ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు ను కొనసాగించాలి. ఆ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు, ఆపై విద్యార్థుల సంఖ్య పెరిగే కొద్దీ ఉపాధ్యాయుల సంఖ్యను పెంచుకుంటూ మోడల్ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. వాటిలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ (పీఎస్ హెచ్ఎం) పోస్టు ఇవ్వాలి. అంతేకాదు పాఠశాలల్లో విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి కూడా ఒక్కొక్క రకమైన పాఠశాలకు ఒక్కో విధానం సరైనది కాద నీ, ప్రాథమిక పాఠశాలలకు పూర్వ ప్రాథమిక విద్యను అను సంధానించాల నీ, ప్రాథమికోన్నత పాఠశాలలో కొనసాగుతున్న చోట ఆరు ఏడు తరగతులు ఉన్నచోట నాలుగు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 6 7 8 తరగతిలో ఉన్నచోట ఆరు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు విధానాన్ని కొనసాగించాలని, పెరిగిన జనాభాకు అనుగుణంగా మునిసిపాలిటీ కార్పొరేషన్ మరియు నూతనంగా వెలిసిన ఆవాస ప్రాంతాలలో పాఠశాలలను ఏర్పాటు చేయాలని, జాతీయ విద్యా విధానము మరియు విద్య హక్కు చట్టంలో పేర్కొన్న మేరకు అన్ని పాఠశాలల్లో మాతృభాష మాధ్యమాన్ని కొనసాగించాలని, సిపిఎస్ జిపిఎస్ రద్దుచేయాలి మెమో నెంబర్ 57 ప్రకారం 2003 డీఎస్సీ వారికి వెంటనే ఓపిఎస్ అమలు చేయాలని, 12వ పిఆర్సి కమిషన్ వెంటనే నియమించి ఐ.ఆర్ ప్రకటించాలని, 11వ పిఆర్సి బకాయాలతో పాటు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన అన్ని రకాల ఆర్థిక బకాయిలను చెల్లించాలని, ఎం టి ఎస్ టీచర్లను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మదన్మోహన్ , దామోదర్, కార్యదర్శి గిరి ప్రసాద్, జిల్లా కార్యదర్శి సేతు వాహన, హరిబాబు, మండల నాయకులు సుబ్రహ్మణ్యం, జయరాం, ఐవి రమణ, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

# నేలకూలిన వృక్షాలు, విరిగిన విద్యుత్ స్తంభాలను త్వరగా తొలగించండి





**మే 5,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతి నగరం లో ఆదివారం కురిసిన అకాల వర్షం, ఈదురు గాలులకు కూలిన భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు ను త్వరగా తొలగించాలని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష ఇంజనీరింగ్ అధికారులను, విద్యుత్ అధికారులను ఆదేశించారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అధికారులు తో కలిసి 11,27 వ డివిజన్ పరిధిలోని చిన్న కాపు వీధి, పెద్ద కాపు వీధి, తాతనగరు లో సోమవారం ఉదయం దగ్గరుండి పర్యవేక్షించారు. నేలాకూలిన బారి వృక్షాలు , విద్యుత్ స్తంభాలు ను త్వరగా తొలగించాలని, డ్రైనేజ్ స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వృక్షాలు , మొక్కలు విద్యుత్ స్తంభాలు కారు, ఆటోలు , షాపులు ధ్వంసమైన వాటిని పరిశీలించారు. వీఆర్వో మాట్లాడి షాపులు వాళ్లకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆదివారం అకాల వర్షం బీభత్సం సృష్టించింది, అకస్మిక వడగండ్లు ఈదురు గాలులతో కూడిన వర్షంతో భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు సకాలంలో నగరపాలక అధికారులు, విద్యుత్ అధికారులు వెంటనే వాటిని తొలగించే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ప్రజలు కూడా రెండు, మూడు రోజుల్లో గాలివాన ఉన్నాయని అప్రవతంలో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు మున్సిపల్ ఇంజనీర్ తులసి కుమార్, డి.ఈ. రాజు, శానిటరీ సూపర్వైజర్ సుమతి, నాయకులు దొడ్డారెడ్డి మునిశేఖర్ రెడ్డి, తులసి యాదవ్, భాష, కృష్ణ, విద్యుత్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్ల్ మార్క్స్ ఆశయాలను కొనసాగిద్దాం

**మే 5,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** కార్ల్ మార్క్స్ ఆశయాలను కొనసాగిద్దామని, నేటి యువతకు మార్క్స్ స్ఫూర్తిదాయకమని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. కార్ల్ మార్క్స్ జయంతి సందర్భంగా సోమవారం తిరుపతి బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్య భవనంలో మార్క్స్ చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మార్క్స్ గొప్పదనాన్ని, ఆయన చేసిన పోరాటాలు, తెగువ గురించి సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ యువతకు వివరించారు. మార్క్స్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి.మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచులయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు రాధాకృష్ణ, సీపీఐ తిరుపతి పట్టణ కార్యదర్శి విశ్వనాథ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు బండి చలపతి, ఉదయ్, రవి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో పిడుగుపాటుతో ఇద్దరు మృతి...

### ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లిన జిల్లా కలెక్టర్...



**బాపట్ల మే 5 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల జిల్లాలో ఆదివారం ఉరుములు మెరుపులతో కురిసిన అకాల వర్షంతో పాటు పిడుగుపడి ఇద్దరు మృతి చెందారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు అకాల వర్షం తెచ్చిన నష్టంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి సోమవారం వీక్షణ సమావేశం నిర్వహించారు మరో రెండు రోజులు వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సీఎం చెప్పారు అధికారుల మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూసుకోవాలన్నారు ప్రతి ఏటా ఏర్పడే విపత్తుల సమయాన్ని పరిగణనలోకి తీసుకుని అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు ప్రాణ నష్టాన్ని పూర్తిగా అరికట్టడానికే ప్రవేశపెట్టిన వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలన్నారు అధికార యంత్రాంగం మానవతా దృక్పథంతో పనిచేయాలన్నారు అనేక ప్రాంతాలలో విద్యుత్ పునరుద్ధరణ కార్యక్రమం సమర్థంగా చేపట్టారని ప్రశంసించారు అకాల వర్షం ధాటికి జిల్లాలో ఆరు పశువులు మృతి చెందాయని జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి సీఎంకు వివరించారు కేవలం మూడు మండలాల్లో మాత్రమే 77 ఎం.ఎం. వర్షపాతం నమోయ్యిందని, మిగిలిన ప్రాంతాలలో వర్షం పడలేదని చెప్పారు వ్యవసాయ పంటలన్నిటికీ కోతలు పూర్తయ్యాయన్నారు. ఇప్పటివరకు ఉద్యాన పంటలకు ఎలాంటి నష్టం వాటిల్ల లేదన్నారు. వాతావరణ శాఖ నుంచి హెచ్చరిక రాగానే దిగువ స్థాయికి ఆ సమాచారాన్ని చేరవేసామని తెలిపారు మృతుల కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలన చేయాలని తహసిల్దార్లను ఆదేశించామన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ సీనియర్ నేత నీలకంఠ నాయుడుకి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన చిత్తూరు పార్లమెంటు ఎం.పీ...

### ఎంపీ ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు



**మే 5,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, మాజీ సర్పంచ్, మాజీ వైస్ ఎంపిపి, మాజీ ప్రింటింగ్ ప్రెస్ డైరెక్టర్ నీలకంఠ నాయుడుకి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అండగా నిలిచారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నీలకంఠ నాయుడుకి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2,76,396 చెక్కును సోమవారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో చూడ చైర్పర్సన్ కటారి హేమలతతో కలిసి అందించి, ఆదుకున్నారు. తెలుగు దేశం పార్టీకి నీలకంఠ నాయుడు అందించిన సేవలు ఎనలేనివని గుర్తు చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..., ఆయనకు పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా నీలకంఠ నాయుడు కుమారుడు.., చిత్తూరు నియోజకవర్గం రూరల్ యూనిట్ ఇన్చార్జ్ శోభన్ బాబు, కోడలు, చిత్తూరు నియోజకవర్గ టీడీపీ కార్యదర్శి బిందు,కుటుంబ సభ్యులు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. దుశ్శాలువాతో సత్కరించారు.

## ప్రశంసలందుకున్న ప్రణీత్ ఫౌండేషన్ ఉచిత అంబులెన్స్ మార్చురీ సేవలు.



**మే 5,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** ప్రణీత్ ఫౌండేషన్ వారు అందిస్తున్న ఉచిత అంబులెన్స్ మార్చురీ సేవలు అభినందనీయం అని టిటిడి అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి అన్నారు. తిరుపతిలో స్థానికంగా ఉన్న స్వీకార్ (టాటా క్యాన్సర్ హాస్పటల్) వారి మూడవ వార్షిక మహోత్సవంలో ప్రణీత్ ఫౌండేషన్ వారు అందిస్తున్న ఉచిత అంబులెన్స్ మార్చురీ సేవలను ప్రశంసించారు. ఈ నేపథ్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరిణీత్ పెనుమాడును టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి, ఐజర్ డైరెక్టర్ ఆచార్య సంతాను భట్టాచార్య, ఐఐటి డైరెక్టర్ ఆచార్య కే ఎన్ సత్యనారాయణ, టాటా ట్రస్ట్ సభ్యులు డా ఎం శర్మ ప్రశంసిస్తూ దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ప్రణీత్ పెనుమాడు మాట్లాడుతూ జ్ఞాపికను అందుకోవడం చాలా సంతోషకరంగా ఉందని ప్రణీత్ ఫౌండేషన్ వారు రాబోయే కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

# మహిళలు మామోగ్రామ్ పరీక్ష చేయించుకోవాలి

**వైద్యాధికారి డాక్టర్ డి.బిందు ప్రియాంక**

**స్విమ్స్ ఆధ్వర్యంలో దగ్గవోలు, సంగనపల్లిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్**




ప్రాథమిక దశలో రొమ్ము క్యాన్సర్ ను గుర్తించేందుకు 35 ఏళ్లు దాటిన మహిళలందరూ మామోగ్రామ్ పరీక్ష చేయించుకోవాలని దక్కిలి పిహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ డి.బిందు ప్రియాంక కోరారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో సోమవారం దక్కిలి మండలం దక్కిలి పిహెచ్ సిలోని దగ్గవోలు, సంగనపల్లి గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.

పింక్ బస్సుల క్యాంపులు జరిగే ప్రదేశాలు

- మే 8న లింగసముద్రం, శ్రీపురం.
- మే 12న మాధవాయపాళెం, తీర్థంపాడు.
- మే 15న మోపూరు, వెలికల్లు.
- మే 19న నాగవోలు, వెంబులియూరు.
- మే 22న పాలుగోడు.

స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్య భాను, డాక్టర్ పద్మావతి, సర్పంచులు ఆర్.చిరంజీవి, కోలా చిన్నమ్మ, పంచాయతీ కార్యదర్శులు ఎం.రమేష్, వెంకటాద్రి, శిరీష, స్థానిక నాయకులు మస్తాన్, వై.ఉదయకుమార్, కె.రాఘవేంద్రరావు, గంగోటి వినోద్ కుమార్, గరిటి చెంచయ్య, గంట రవి చందర్, ఉడతల సీనయ్య, చిట్టేటి పెంచలయ్య, ఎమ్ఎల్ హెచ్ పిలు ఎం.అనిత, ఏఎన్ఎంలు కె.కామాక్షి, ఎం.నాగమణి, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఓ

# బిగ్ బాస్ షో నీచపు సంస్కృతి

ఈ విషయంపై కొన్నేళ్లుగా పోరాటం చేస్తున్నాం...
అందులో భాగంగా కోర్టుకు వెళ్లాం...
కోర్టు నుంచి బిగ్ బాస్ నిర్వాహకులకు నోటీసులు వెళ్లాయి..
బిగ్ బాస్, అందాల పోటీలు మన భారత సంస్కృతి కాదు..
రెండూ పాశ్చాత్య సంస్కృతి విధానమే...
ఇలాంటి చర్యలకు ఇకనైనా అడ్డుకట్ట వేయాలి..
మీడియా సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ..




**మే 5,(ప్రజా జ్యోతి ),తిరుపతి జిల్లా ప్రతినిధి** బిగ్ బాస్ షో ముమ్మాటికీ అసాంఘిక చర్య, నీచపు సంస్కృతే. కొన్నేళ్లుగా పోరాటం చేస్తుంటే కోర్టుకెళ్లాక మూడేళ్లకు బిగ్ బాస్ నిర్వహకులకు నోటీసులు వెళ్లాయని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. తిరుపతి బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్య భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బిగ్ బాస్ షో ద్వారా సమాజానికి హాని ఉందని, షో ద్వారా నీచపు సంస్కృతికి ప్రజలు ఆకర్షితులై అనేక అవాంతరాలు కలిగి అవకాశం ఉందని తొలి నుంచి పోరాటం చేస్తున్నామని ఆయన అన్నారు. తక్షణమే బిగ్ బాస్ షో వంటి అసాంఘిక కార్యకలాపాలను నిలుపుదల చేయాలని పలు దఫాలుగా పోరాటాలు చేశామన్నారు. అయితే అప్పట్లో బిగ్ బాస్ షోపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే తీసుకోకపోగా, జిల్లా కోర్టులు సైతం విన్నపాలను స్వీకరించలేదన్నారు. ఈ నేపథ్యంలో తాను స్వయంగా రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి బిగ్ బాస్ షో వల్ల సమాజానికి కలిగే నష్టాన్ని, షో ద్వారా నిర్వాహకులు బాహ్యప్రపంచానికి ఇస్తున్న మెసేజ్ ఫలితంగా అనేక ఇబ్బందులు కలుగుతాయని పేర్కొంటూ కోర్టులో కేసు దాఖలు చేసినట్లు వివరించారు. మూడేళ్ల తరువాత కోర్టు నుంచి నేటికి బిగ్ బాస్ నిర్వాహకులకు, బాధ్యులకు నోటీసులు వెళ్లాయని, బిగ్ బాస్ షో వల్ల సభ్యసమాజానికి ఎలాంటి మెసేజ్ ఇవ్వదలచుకున్నారో వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇదిలా ఉండగా తెలంగాణలో ఇటీవల స్త్రీ అందాల పోటీలను నిర్వహించడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రపంచంలోనే భారత సంస్కృతి అత్యున్నతమైనదని, స్త్రీని గౌరవించుకోవడంలో మన భారతీయుల గొప్పదనమని, ప్రపంచ దేశాలన్నీ భారత సంస్కృతిని అనుసరిస్తుంటే పాశ్చాత్య సంస్కృతిని అనుసరించి హైదరాబాద్ లో స్త్రీ అందాల పోటీలు నిర్వహిండం దౌర్భాగ్యం అన్నారు.

# వైసీపీ హయాంలో యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు

టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కురువ సురేష్
యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

**గుంతకల్లు మే 5 (ప్రజా జ్యోతి):** సులభంగా అధిగ నగదును అర్జించవచ్చు అంటూ బెట్టింగ్ లోకి దిగడం, లోన్ యాప్స్ ను ఆశ్రయించి మీ భవిష్యత్ ను అంధకార మయం చేసుకోవద్దు, బెట్టింగ్ అనేది ఒక వ్యసనం,చట్ట వ్యతిరేకం.. అన్న విషయాన్ని యువత గుర్తుంచుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కురువ సురేష్ తెలిపారు. సురేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో బెట్టింగ్, లోన్ యాప్ ల సంస్కృతి పెరిగిపోయింది. వీటిని నియంత్రించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఆపరేషన్ ఈగిల్ కార్యక్రమా న్ని చేపట్టి గంజాయి,డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపడం జరిగింది.బెట్టింగ్ ను కూడా నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలతోగానీ, స్నేహితులు చెప్పే మాటలతో గానీ ఎవరూ బెట్టింగ్ యాప్ లు, లోన్ యాప్ ల జోలికి వెళ్లవద్దు. బెట్టింగ్ యాప్ లను ప్రోత్సహించి వైసీపీ నేతలు జైలుపాలయ్యారన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి.స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు రద్దు చేయడం,ఉద్యోగ నోటిఫికేష న్లు లేకపోవడం,కొత్త పరిశ్రమలు రాకపోవడం, ఉన్నవి తరలిపోవడం వంటి జగన్ ప్రభుత్వ చర్యలతో యువత రోడ్డున పడ్డారు. నిరాశా నిస్పృహలతో బెట్టింగ్,డ్రగ్స్ వంటి వాటికి అలవాటుపడి ఉజ్వలమైన భవిష్యత్ ను అంధకారమ యం చేసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువత సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి పెట్టి 20 లక్షల ఉద్యోగాలు కల్పించడ మే లక్ష్యంగా పనిచేస్తోందని, గడిచిన 11 నెలల్లో 16,347 పోస్టులతో మెగా డీయస్సీ, 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ, రూ.8.5 లక్షల కోట్ల పెట్టుబడులతో 5 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించే లా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది అని కురువ సురేష్ తెలియజేశారు.



# అనుమతి లేని ఫ్లెక్సీలను తొలగించాలి...

## ఏఐఎస్ఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శి ఫర్హాన్

**గుంతకల్లు మే 5 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు వారు అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని మున్సిపల్ మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ కి అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శి ఫర్హాన్ మాట్లాడు తూ గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల వారు ప్రభుత్వ నియమ నిబంధనల ను విరుద్ధంగా పట్టణ వ్యాప్తంగా 10వ తరగతి మరియు ఇంటర్ మీడియాట్ ఫలితాల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారని,విద్యార్థుల తల్లిదండ్రులను మభ్య పెట్టేందుకు ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా విద్యాసంస్థల యాజమాన్యాలు ఏర్పాటు చేసినటువంటి ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య తరఫున మున్సిపల్ కమిషనర్ ని కోరారు. అదేవిధంగా విద్యాశాఖ అధికారులు నూతన విద్య సంవత్సరనికి ముందుగానే ప్రచారాలు చేస్తున్నారు, ప్రభుత్వం చెప్పినప్పటికీ కూడా ప్రచారాలు ఆపకుండా ప్రభుత్వ విద్యాసంస్థల పునాదులను కుల్లగొట్టేందుకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థ ల యాజమాన్యం నడుస్తుంది దీనిపైన చర్యలు తీసుకోవాల ని ఏఐఎస్ఎఫ్ తరఫున కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు ముస్తఫా,హర్షద్, భాస్కర్,ఫరూక్,రేహబెర్ తదితరులు పాల్గొన్నారు.



## రాచపల్లి గ్రామంలో మురళిరాజు పర్యటన

ఒమ్మి వారి ఆధ్వర్యంలో జరుగుతున్న గంగాలమ్మ గాబు సంబరాల్లో పాల్గొన్న మురళి రాజు







**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు** ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో గంగాలమ్మ గాబు సంబరాల్లో పాల్గొని గంగాలమ్మ అమ్మవారిని దర్శనం చేసుకుని 5000 రూపాయలు విరాళం అందజేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు%ం%నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు%ం%ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ఒమ్మి గంగరాజు ,ఒమ్మి చక్రం ,ఒమ్మి సత్తిబాబు ,మచ్చర్ల శ్రీను ,దారా నూకరాజు ,బొల్లు నాగేశ్వరరావు ,జువ్వల దొరబాబు ,కోన బాబ్జిపోకనాటి వెంకటేశ్వరరావు ,నల్ల వెంకటేష్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులుగా లోకేష్, మధు ఏకగ్రీవ ఎన్నిక





**బద్వేల్ మే 5 (ప్రజా జ్యోతి న్యూస్)** అఖిల భారత యువజన సమాఖ్య బద్వేలు పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దలపల్లె ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యలు మరియు యువత హక్కుల పైన మరియు స్థానిక సమస్యల పైన భవిష్యత్ పోరాటాలు చేసేందుకు కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 15 నుండి 18 వరకు ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు తిరుపతిలో జరుగుతున్నాయని దేశంలో ఈ రాష్ట్రంలో యువత ఎదుర్కొంటున్న సమస్యల పైన మరియు రాష్ట్ర ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు యువత హక్కులు మరియు ఉపాధి పైన భవిష్యత్ కార్యాచరణ కు ఈ మహాసభలు వేదిక కానున్నాయని ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా యువత వేలాదిగా పాల్గొంటున్నారని మన జిల్లా నుండి కూడా యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టణ అధ్యక్ష,కార్యదర్శులతో పాటు మరో తొమ్మిది మందితో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## బి.యస్.ఎన్.ఎల్. అడ్వైజరీ కమిటీలో చిత్తూరు పార్లమెంటు తెలుగు తమ్ముళ్లుకు స్థానం కల్పించిన కేంద్ర ప్రభుత్వం

చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు సిఫారసును పరిగణలోకి తీసుకున్న కేంద్ర సమాచార, సాంకేతిక శాఖా మంత్రి



**మే 5,(ప్రజా జ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** తెలుగు దేశం పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేసిన చిత్తూరు పార్లమెంటుకు సంబంధించిన మాల,మాదిగ, యాదవ ,కమ్మ, కాపు సామాజిక వర్గాలకు చెందిన తెలుగు తమ్ముళ్లుకు బి.యస్.ఎన్.ఎల్. అడ్వైజరీ కమిటీలో కేంద్ర ప్రభుత్వం స్థానం కల్పించింది. టిడిపి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న డి. సునీత,యం.కోదండయ్య, కె .లోకనాథరెడ్డి, కె.సాయి సమీర్ కుమార్, ప్రకాష్.. సేవలను గుర్తించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., వారిని టి.ఏ.సి అడ్వైజరీ కమిటీలో సభ్యులుగా నియమించాలని కోరుతూ.., కేంద్ర సమాచార, సాంకేతిక శాఖామంత్రికి లేఖ రాశారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..,సిఫారసును పరిగణలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ...,నామినేటెడ్ పోస్టుల భర్తీకి ఆమోద ముద్ర వేస్తూ.., ఉత్తర్వులు జారీచేసింది. తన విజ్ఞప్తిని మన్నించిన కేంద్ర సమాచార, సాంకేతిక శాఖా మంత్రి జ్యోతిరాధిత్య సింధియాకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.

## నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే చర్యలు తప్పవు: మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్






గుంతకల్లు మే 5 (ప్రజా జ్యోతి):నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వినియోగించే వారిపై చర్యలు తప్పవని గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ దుకాణదా రులను హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలమేరకు సోమవారం మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ సచివాలయం శానిటేషన్ సెక్రెటరీస్ తో కలిసి పట్టణము నందు ప్లాస్టిక్ రైడ్ నిర్వహించ డం జరిగినది.ఈ రైడ్ నందు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను వాడుతున్న 8 దుకాణాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్కడ నిల్వ ఉంచిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ మొత్తాన్ని సీజ్ చేసి అనంతరం సదరు దుకాణ యాజమానులకు 13,500/- రూపాయలు పెనాల్టీ విధించారు. అదేవిధంగా ప్రజలు కూడా ప్లాస్టిక్ కవర్లకు బదులు జ్యూట్ బ్యాగులు, చేతి కర్ర సంచులు వాడాలని సూచించారు. ఈ రైడ్ నందు అసిస్టెంట్ కమిషనర్,శానిటరీ ఇన్స్పెక్టర్స్ చంద్రశేఖర్, హరినాథ్,డివిజన్ మేస్త్రీలు, శానిటరీ సెక్రెటరీస్ పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో అరినే రాజేష్ జన్మదిన వేడుకలు



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్..** జగ్గంపేట నియోజకవర్గం,కిర్లంపూడి మండలం శృంగరాయుని పాలెం గ్రామానికి చెందిన జగ్గంపేట నియోజకవర్గ ఐటి కోఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న అరినే రాజేష్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అరినే రాజేష్ సేవలను గుర్తించి తుమ్మలపల్లి రమేష్ పూలమాలలతో సత్కరించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఉలిసి అయిరాజ్,జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## గోనెడలో అకాల వర్షానికి దెబ్బ తిన్న వరి పంట





**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్..** ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి- మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు అల్లు శివరామకృష్ణ కిర్లంపూడి ఆరుగాలం కష్టపడి పండించిన పంటపై ప్రకృతి కన్నెర్ర జేసింది. అకాల వర్షం రూపంలో రైతు నోటి కాడ ముద్ద లాగేసింది.ఇటీవల కురిసిన అకాల వర్షానికి కిర్లంపూడి మండలం గోనేడలో వరిపంట నేలవాలి చేతికి వచ్చిన పంట పూర్తిగా పాడైపోయింది.కిర్లంపూడి మండల వ్యవసాయ శాఖాధికారిణి జోకా అమృత ఆదేశాలతో గ్రామ ఉద్యాన సహాయకురాలు హరిత గ్రామానికి చెందిన ఎంపీటీసీ మరియు మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు అల్లు శివరామకృష్ణ ఆధ్వర్యంలో దెబ్బతిన్న వరి పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అల్లు శివరామకృష్ణ మాట్లాడుతూ సంబంధిత అధికారులకు నివేదిక పంపి రైతులకు న్యాయం చేయాలని కోరారు.బొండాలు రకం వేసిన రైతులు పంట కోతలు ఆలస్యంగా ప్రారంభిస్తారని,అందువల్ల చేతికందిన పంట ఇటీవల కురిసిన వర్షాలకు వర్షార్పణమైందని ప్రభుత్వమే వెంటనే ఆదుకోవాలని ఆయన కోరారు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక



కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ %పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి- జిల్లా ఎస్పీ. ఈరోజు కార్యక్రమమునకు 66 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియచేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీగారు తెలిపారు.

## ధాన్యం కొనుగోలులో ధళారీలు, మిల్లర్ల దోపిడి అరికట్టాలని ఏపి కౌలురైతుల సంఘం డిమాండ్.



**పోడూరు, మే 5,ప్రజాజ్యోతి న్యూస్ :** ధాన్యం కొనుగోలులో కౌలురైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు డిమాండ్ చేశారు. పోడూరు మండలంలోని పెనుమదం,గుమ్ములూరు, పైడావ,పోడూరు గ్రామాల్లో సోమవారం పర్యటించి రైతులతో మాట్లాడామన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో ఎంతమంది అధికారులను నియమించిన ధాళారులు,మిల్లర్ల దోపిడి అరికట్టడంలేదని విమర్శించారు. కౌలురైతులతో మాట్లాడే సమయంలో పలువురు మాట్లాడుతూ రైతుభరోసా సిబ్బంది తేమశాతం నిర్ధారణ రశీదులు ఇవ్వడంలేదని దీంతో ధాన్యం పట్టే మధ్యవర్తులు తిరిగి తేమశాతం వేసి వాళ్ళదగ్గర వచ్చినదే ఫైనల్ అని మిల్లర్లకు డబ్బులు కట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ధాన్యం మిల్లులకు వెళ్ళాక తరుగుశాతం, నూకశాతం పేరుతో వేలాది రూపాయలు కట్టించుకుంటున్నా అధికారులెవరు పట్టించుకోవడం లేదన్నరన్నారు. ధళారీల దోపిడీ అరికట్టాలని రైతుసేవా కేంద్రంలో తేమశాతం రశీదులు ఇవ్వాలని, తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని సమస్యపై మండల వ్యవసాయ అధికారి ఏవో తో మాట్లాడామని తెలిపారు.

# ఏపిపిజిసెట్-2025 ఆన్లైన్ దరఖాస్తుల గడువు పెంపు



**మే 5,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి పక్షాన ఏపిపిజిసెట్ - 2025 నిర్వహణ బాధ్యతలను శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహిస్తుంది.. కాగా మార్చి 31 వ తేదీన ఏపిపిజిసెట్ - 2025నోటిఫికేషన్ విడుదలైంది. ఏప్రిల్ 2 వ తేదీన ఆన్లైన్ దరఖాస్తులు ఆరంభమైనాయి. మే నెల 5 వ తేదీ వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. కాగా ఈ గడువు తేదీని ఎలాంటి అపరాధ రుసుం లేకుండా మే నెల 11 వ తేదీ వరకు ఉన్నత విద్యా మండలి అనుమతతో పొడిగించడం జరిగిందని, పిజిసెట్-2025 ఛైర్మన్ ఆచార్య అప్పారావు, కన్వీనర్ ఆచార్య పి.సి.వెంకటేశ్వర్లు తెలియజేశారు. వి.సి.మాట్లాడుతూ తొలిసారిగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ఏపిపిజిసెట్-2025 నిర్వహించే బాధ్యతను ఉన్నత విద్యామండలి అప్పగించిందని, ఈ సారి ఎం.ఏ,ఎం.కామ్. ,ఎం.ఎస్సీ. వంటి పి.జి. కోర్సుల్లో విద్యార్థుల సౌలభ్యం కోసం ఆన్లైన్ అప్లికేషన్ గడువు తేదీని ఎలాంటి అపరాధ రుసుం లేకుండా 5/5/2025 నుంచి 11/5/2025 వరకు పొడిగించామని తెలిపారు. ఇంకా కొన్ని విశ్వవిద్యాలయాలలో డిగ్రీ పరీక్షలు జరుగుతున్నాయని, అందువల్ల విద్యార్థుల అభ్యర్థన మేరకు 6 రోజుల పాటు గడువు తేదీని పొడిగించామని అన్నారు. 1000/- రూపాయల అపరాధ రుసుముతో మే నెల 12 వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు, 2000/- రూపాయల అపరాధ రుసుముతో మే మే నెల 20 వ తేదీ వరకు, 4000/- రూపాయల అపరాధ రుసుముతో మే నెల 24 వ తేదీ వరకు, 10000/- రూపాయల అపరాధ రుసుముతో మే నెల 25 వ తేదీ వరకు అన్లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని వారు వివరించారు. ఈ ఎంట్రన్స్ పరీక్ష 153 కోర్సుల్లో చేరడానికి 31 పరీక్షలను 9/6/2025 నుండి 13/6/2025 వరకు మూడు సెషన్స్ లలో నిర్వహిస్తారని ,13 పాత జిల్లా కేంద్రాలను ఆధారంగా దాదాపు 35 పరీక్ష కేంద్రాలలో పరీక్ష జరుగుతుందని , ఇప్పటి వరకు 22 వేల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, ఇంకా దరఖాస్తు చేయని విద్యార్థులు ఈ సదవకాశం వినియోగించు కోవాలని కన్వీనర్ తెలిపారు.

# భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా జాతర ఏర్పాట్లు పక్కాగా చేపట్టండి.





**మే 5,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా గంగ జాతర ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఈ నెల 6 నుండి ప్రారంభం కానున్న తాతయ్య గుంట గంగమ్మ జాతర కు జరుగుతున్న ఏర్పాట్లను సోమవారం ఉదయం వివిధ శాఖల అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఆలయంలో అమ్మవారి దర్శనానికి భక్తుల కొరకు చేసిన ఏర్పాట్లు, ఇందిరామైదానం, క్యూ లైన్లు, పొంగళ్ళు కొరకు చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గంగ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేయాలని అన్నారు. దర్శనానికి అనుమతించే ధర్మ దర్శనం, ప్రత్యేక దర్శనం, విఐపి లు వెళ్ళే క్యూ లైన్లను పక్కగా చేయాలని అన్నారు. దర్శనానంతరం భక్తులు వెలుపలికి వెళ్ళే ర్యాంప్, క్యూ లైన్లను ఆర్ అండ్ బి అధికారులు తనిఖీ చేయాలని అన్నారు. భక్తులు ఆలయ ప్రదక్షిణ చేసే మార్గం ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తూ భక్తుల మధ్య తోపులాట జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆలయంలోనూ, పరిసరాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి, శుభ్రంగా ఉంచాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. తుడా కార్యాలయంలో వి ఐ పి ల వాహనాలు పార్కింగ్ చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. మిగిలిన వాహనాలు లోనికి రాకుండా ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు. ఇందిరా మైదానంలో సాంస్కృతిక ప్రదర్శనలకు అనువుగా ఏర్పాట్లు చేయాలని తుడా అధికారులను ఆదేశించారు. ఆలయం కు వెళ్ళే మార్గంలో ఉన్న దుకాణదారులు రోడ్లపైకి రాకుండా మార్కింగ్ చేయాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. పొంగళ్ళు పెట్టే మార్కెట్ లో తగు ఏర్పాటు చేసి, నీరు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు సాయంత్రం లోపు పూర్తి చేయాలని అన్నారు. కమిషనర్ వెంట రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి. మునికృష్ణ, ఆర్డీవో రామ్మోహన్, ఏఎస్పీ రవి మనోహరాచారి, సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, డి ఎస్పీ లు రామకృష్ణాచారి, భక్తవత్సలం, తుడా ఈ.ఈ.రవీంద్ర, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఆలయ ఈ ఓ జయకుమార్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఉత్సవ కమిటీ సభ్యులు మహేష్ యాదవ్, టిటిడి, తుడా , నగరపాలక సంస్థ, పోలీసు, ఫైర్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో పూర్వ విద్యను కొనసాగించాలి

**ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి**

**ఏపి.టి.ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కోరుకొండ విజయ్ కుమార్**




**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రభుత్వ విధానాలతో ప్రభుత్వ విద్యా రంగంలో తీవ్ర ఒత్తడికి గురి అవుతుందని ఏపి.టి.ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కోరుకొండ విజయ్ కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీచర్ ఫెడరేషన్ పిలుపు మేరకు పొందూరు మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కోరుకొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ దశాబ్దాల నుండి అమలు లో ఉన్న గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రాథమిక విద్యకు విఘాతం ఏర్పడుతుం దని అన్నారు. ప్రాథమిక పాఠశాల స్థానంలో కేవలం 1,2 తరగతులతో వేల సంఖ్యలో ఫౌండేషన్ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నారని , దీని వలన ఎంతో మంది విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. అంతే కాకుండా గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగ , ఉపాధ్యాయులు ఆర్థిక సమస్యలు పరిష్కారం కాక తీవ్ర ఆందోళన లో ఉన్నారని ,12 వ పీఆర్సీ కమిషన్ , మధ్యంతర భృతి , డి. ఏ లు మంజూరు లో తీవ్ర జాప్యం వహిస్తున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వాలు స్పందించాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ విద్యా విధానాన్నే కొనసాగించాలన్నారు . సీపీఎస్ ,జి.పి.ఎస్ రద్దు చేయాలని ,12 వ పీఆర్సీ కమీషన్ ను నియమించి ఐ.ఆర్ ప్రకటించాలని కోరారు. వీటితో పాటు పెండింగ్ లో ఉన్న డి. ఏ లు , తదితర సమస్యలకు పరిష్కారం కల్పించాలని మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో పొందూరు మండల అధ్యక్షులు మొగదాల రమణ రావు , సెక్రటరీ పొన్నాడ తేజేశ్వర రావు , ఏపి.టి.ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్జీలు పునరావృతం కారాదు:ఎస్పీ



**బాపట్ల మే 5 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన వినతులను నిర్ణీత గడువులోపు చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను ఎస్పీ స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను విని ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. చట్ట పరిధిలో విచారించి నిర్ణీత గడువులోపు చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను పంపాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు ఇతర పలు సమస్యల పరిష్కారం కోసం 51 మంది ఫిర్యాదుదారులు తమ అర్జీలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆర్డీవో వినతి పత్రం







**నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్.**
**మే 5,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి**
రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న దశలవారీ ఉద్యమంలో భాగంగా, తిరుపతి జిల్లా సెక్రటరీ బి.ఎస్ బాబు నాయకత్వంలో, రెవెన్యూ డెవలప్మెంట్ ఆఫీసర్ మెమోరాండం ఇచ్చారు ఈ మెమోరాండంలో ముఖ్యంగా పలు కీలక అంశాలు ప్రస్తావించబడ్డాయి. అవి క్రింద విధంగా ఉన్నాయి: 1/2019 సర్క్యులర్‌ను తక్షణమే అమలులోకి తీసుకురావాలి. అక్రమ సస్పెన్షన్లు, ఉద్యోగ తొలగింపులను నిలిపివేయాలి. మహిళా ఉద్యోగులకు పిల్లల సంరక్షణ కోసం ప్రభుత్వ జీవో ప్రకారం సెలవు మంజూరు చేయాలి. ప్రస్తుత ఈ హెచ్ ఎస్ పథకాన్ని తొలగించి, పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలి. ఏపీఎస్ఆర్టీసీలో క్యాడర్ స్ట్రెంత్‌ను అనుసరించి అమలు చేయాలి. జీఓ 114 ప్రకారం నైట్ హాల్ట్ బాటాను రూ.150 నుండి రూ.400కి పెంచాలి. ఎలక్ట్రిక్ బస్సులు ప్రభుత్వము లేదా ఆర్టీసీ సమస్త ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలి. ఉద్యోగులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొన్నప్పుడు జీతంతో కూడిన సెలవు మంజూరు చేయాలి. గ్యారేజీలలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి. గత నాలుగేళ్లుగా ఆగిపోయిన ప్రమోషన్లను తక్షణమే అమలులోకి తేవాలి. ఉద్యోగుల అవసరాన్ని బట్టి ఎక్స్ట్రా ఆర్డినరీ లీవ్ (ఈఓఎల్) మంజూరు చేయాలి.ఆన్ కాల్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి. పారదర్శకమైన ట్రాన్స్ఫర్ పాలసీని అమలు చేయాలి.డబుల్ డ్యూటీలకు ఉన్న పారితోషికాన్ని పెంచాలి. ఈ కార్యక్రమంలో మంగళం డిపో అధ్యక్షులు ఆర్.యం. రెడ్డి , సెక్రటరీ ఎం.ఎస్. నాయక్ , తిరుమల డిపో అధ్యక్షులు వి.వి.కే. నాయుడు , సెక్రటరీ పసుపులేటి రమణయ్య గారు, తిరుపతి డిపో అధ్యక్షులు భాస్కర్ , సెక్రటరీ దాము , దినకర్ , అలిపిరి డిపో అధ్యక్షులు మధు గారు, సెక్రటరీ బావాజీ , తిరుమల డిపో అసిస్టెంట్ సెక్రటరీ ఎల్.ఎస్. నాయుడు గారు, మరియు సిసిఎస్ డెలిగేట్ ధనుంజయ తదితర నాయకులు పాల్గొన్నారు.

# జగన్ కాలనీలపై సవతి తల్లి ప్రేమ చూపుతున్న కూటమి.

## వర్షం వస్తే అంతే,మౌలిక సదుపాయాలు లేక అవస్థలు






**పోడూరు /పెనుగొండ, మే 5,ప్రజాజ్యోతి న్యూస్ :** ఆ కాలనీలు గత ప్రభుత్వ హయాంలో జగన్ ఇచ్చి ఉండవచ్చు, అక్కడ నివసిస్తున్న ప్రజలు సామాన్యులు, రెక్కాడితే డొక్కాడని రోజువారి కూలీలు, నీడ కోసం సొంత ఇల్లు అంటూ ఉండాలని పోరాడి సాధించుకున్న కాలనీలు పట్ల కూటమి ప్రభుత్వం సీత కన్ను వేసింది. అధికారులకు పలుదపాలు, ఎమ్మెల్యేలకు అనేకసార్లు మొర పెట్టుకున్నా కాలనీ ప్రజల పట్ల సవతి తల్లి ప్రేమతో ఉన్నారే తప్ప మౌలిక సదుపాయాలు కల్పితంలో ఎటువంటి కనికరం చూపించడం లేదని తెలుస్తోంది. ఇటీవల పెనుగొండ తాహసిల్దార్, మండల అభివృద్ధి అధికారి, గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను లబ్ధిదారులు కలిసిన సందర్భంలో రోడ్లు, త్రాగునీరు, వీధిలైట్లు లేక అల్లాడిపోతున్నామని వర్షాకాలం వస్తే కాలనీలలో నివసించడం కష్టమని తెలిపామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం సిపిఎం పార్టీ పెనుగొండ మండల కార్యదర్శి ఎస్కె పాదుషా కాలనీ ప్రజలను ప్రజలను కలిసి పలకరించారు. ప్రభుత్వం ఇచ్చిన మునమర్రు రోడ్డు కాలనీలో మరియు అడ్డపుంత లో 10 నుండి 15 కుటుంబాలు కాపురం ఉంటున్నాయని వారికి రేషన్, గ్యాస్ వంటివి సరఫరా కావడం లేదని అధికారులు తక్షణం వారికి అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెనుగొండ మండల ప్రజా పరిషత్ అధికారి టి సూర్యనారాయణ మూర్తి గత పది రోజుల క్రితం ఆయా కాలనీలను పరిశీలించి రోడ్లు, త్రాగునీరు, వీధిలైట్లు ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీ ఏమైంది అని ఎస్కె పాదుషా ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులతో మాట్లాడి తక్షణం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

# బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి






**ఉపాధి కూలీలకు బీమా పథకాలపై అవగాహన**
**గ్రామంలో పథకాలపై విస్తృత ప్రచారం చేయిస్తామన్న సర్పంచి**

**పోడూరు మే 5, ప్రజాజ్యోతి న్యూస్ :** ప్రమాదం వాటిల్లి మరణాల సంబంధించిన సమయాల్లో వర్తించే బీమా పథకాల ప్రయోజనాలను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని పోడూరు సర్పంచి చెట్టిబత్తుల సువర్ణరాజు, పోడూరు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు ఉపాధి కూలీలకు సూచించారు.పోడూరు మండలం పోడూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి కూలీల వద్దకు బ్యాంక్ మేనేజర్ దుర్గారావు దుర్గారావు కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మొగల్తూరులో జరిగిన ప్రమాదంలో ముగ్గురు ఉపాధి కూలీలు మృతి చెందారు అన్నారు. ప్రతి కూలి బీమా పథకాల్లో నమోదు కావాలని, పథకాల ప్రయోజనం గుర్తించాలంటే బీమాపై ప్రజలకు అవగాహన తప్పనిసరి అన్నారు. ప్రతి ఒక్కరూ నమోదు కావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశించారన్నారు. అందుకు అనుగుణంగా ప్రతి గ్రామాన్ని సందర్శించి ఉపాధి కూలీలకుకేంద్ర ప్రభుత్వ పథకాలైన జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలపై కూలీలకు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు.పేద మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని దేశ ప్రధాని నరేంద్ర మోడీ సామాజిక భద్రతా పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. సంవత్సరానికి కేవలం రూ.20 చెల్లిస్తే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ద్వారా రూ.2 లక్షలు ప్రమాద భీమా జరుగుతుంది అన్నారు. . ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద సంవత్సరానికి రూ.436 చెల్లిస్తే రూ.2 లక్షలు బీమా కుటుంబానికి చెల్లిస్తామన్నారు. ఇటువంటి పింఛన్ పొందని వారికోసం ప్రత్యేకంగా అటల్ పింఛన్ యోజన పథకం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.పోడూరు గ్రామ సర్పంచి సిహెచ్.సువర్ణరాజు మాట్లాడుతూ మండుటెండను సైతం లెక్కచేయకుండా ఉపాధి కూలీలకు బీమా పథకాలపై అవగాహన కల్పిస్తున్న మేనేజర్ సేవలు అభినందనీయమన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఈ పథకంలో నమోదయ్యేలా గ్రామంలో ప్రచారం చేయిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచి ఎస్.జయ రామకృష్ణ, ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ కె.బాబురావు,ఫీల్డ్ అసిస్టెంట్ కె.లక్ష్మీకుమారి, ఉపాధి కూలీల మేస్త్రులు దొంగ లక్ష్మి, పి.మహేశ్వరి, బి.వెంకటలక్ష్మి, కూలీలు తదితరులు పాల్గొన్నారు

## కారల్ మర్క్స్ కు ఘన నివాళులు.




**పోడూరు /ఆచంట.మే 5,ప్రజాజ్యోతి న్యూస్.** పెట్టుబడిదారులు సాగిస్తున్న దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులు కష్టజీవులను ఐక్యం చేసే శాస్త్రీయమైన సిద్ధాంతాన్ని రూపకల్పన చేసిన మహనీయులు కార్ల్ మార్క్స్ అని సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు అన్నారు. కార్ల్ మార్క్స్ 207 వ జయంతిని సోమవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎస్ వి ఎన్ శర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న పేదరికం,దానికి కారణమైన దోపిడీ ని నిర్మూలించే శాస్త్రీయ శ్రామిక వర్గ సిద్ధాంతం మార్క్సిజం అని అన్నారు. తొలుత కారల్ మార్క్స్ చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు తోటపల్లి సత్యన్నారాయణ, తలుపురి బుల్లబ్బాయి లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యులు ఎస్ వి ఎన్ శర్మ మాట్లాడుతూ తాను చూపిన మార్గంలో దోపిడీకి గురౌతోన్న ప్రజానీకాన్ని ఐఖ్యం చేసి సామాజిక, కార్మిక వర్గ సిద్ధాంతం మార్క్సిజం సిద్ధాంత అధ్యయన ప్రాముఖ్యతను విస్తృతపరచి,ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు తలుపూరి బుల్లబ్బాయి,కుసుమే జయరాజు,సీనియర్ నాయకులు బండి రంగారావు, చదలవాడ చంటిబాబు, తాళ్ళ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందజేత



**తూ.గో. జిల్లా, తాళ్లపూడి మండలం, మే5, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో దళిత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో పదవ తరగతి మరియు ఇంటర్ పాసైన విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ దగ్గర సోమవారం నిర్వహించారు. పదవ తరగతి మరియు ఇంటర్ (ద్వితీయ సంవత్సరం) విద్యార్థులకు మరపట్ల అరుణ్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా వచ్చిన జోడాల వెంకట్ మాట్లాడుతూ యువత ఏదయినా సాదించాలి అంటే అది చదువు ద్వారానే సాధ్యం అన్నారు. కష్టపడి చదివి మీ తల్లి దండ్రులకు మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. యువతను ముందుకు తీసుకు వెళ్ళడానికి నావంతు సహాయం చేస్తాను అని అన్నారు. శెట్టిమాలి మోహన్ (బ్యాంకు మేనేజర్) మాట్లాడుతూ అంబేద్కర్ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు వెళ్లారని అన్నారు. అలాగే మీరు కష్టపడి చదివి పోటీ ప్రపంచంలో విజయం సాదించాలి అన్నారు. మరపట్ల అరుణ్ కుమార్ విద్యార్థులు ఉన్నత శిఖరాలు సాదించాలి అంటే ఒక్క చదువు వల్ల మాత్రమే సాధ్యం అవుతుంది కాబట్టి విద్యార్థులు చదువు అనేది దినచర్యలో ఒక భాగంగా పెట్టుకోవాలి అన్నారు. నేరేడిమెల్లి చంద్ర శేఖర్ దళిత స్టూడెంట్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ విద్యార్థులు పూర్తిగా చదువుమీదే దృష్టి పెట్టాలి సమయం వృధా చేయకూడదని అన్నారు . విద్యార్థులు బాగా చదివి ఉద్యోగాలు సాధిస్తే మీ తల్లిదండ్రులు మీ ఊరు బాగుంటుంది నలుగురిని ముందుకు తీసుకువెళ్ళడానికి అవకాశం ఉంటుంది అన్నారు. అలాగే రానున్న కాలంలో విద్యార్థుల కోసం లైబ్రరీ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో నేరేడిమెల్లి చంద్ర శేఖర్, వైస్ ప్రెసిడెంట్ దాసరి హితేష్, సెక్రటరీ కొనాల అభిషేక్ వర్మ, ట్రెజరర్ దాసరి రాకేష్, కన్వీనర్స్, అడ్వైజర్స్, డి ఎస్ ఎఫ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## 72 మిస్ వరల్డ్ పోటీలుకు అంతా సిద్ధం

**హైదరాబాద్ :** హైదరాబాద్ వేదికగా 72 మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఈ నెల 10 నుంచి 31వ తేదీ వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ ప్రతిష్ఠాత్మ మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించబోతోంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను తెలంగాణ పర్యాటక శాఖ చూసుకొంటోంది. ఈ నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీల గురించి సెలబ్రిటీలు, స్పోర్ట్సు స్టార్లతో ప్రచారం చేయిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ జరూర్ ఆనా' అంటూ తెలంగాణ స్పోర్ట్సు స్టార్ పీవీ సింధూ చేసిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ వీడియోలో భారతదేశం అందం, సంస్కృతి, ఐక్యతతో కూడిన ఈ ప్రపంచ వేడుక కోసం ఉత్సాహాన్ని పంచుకుందాం రండి తెలంగాణకు అంటూ పీవీ సిందూ పిలుపునిచ్చారు.హైదరాబాద్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన 72 మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించబోతోంది. ఈ నెల 10 నుంచి 31వ తేదీ వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో 120 దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు తెలియజేయడానికి ఇది ఒక మంచి వేదిక అవుతుందని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఈ మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాలకు చెందిన కంటెస్టెంట్స్ హైదరాబాద్ చేరుకుంటున్నారు. నగరాని చేరుకుంటున్న ముద్దుగుమ్మలకు తెలంగాణ పర్యాటకశాఖ పూర్తి సాంప్రదాయ పద్ధతితో ఆహ్వానం పలుకుతోంది.

**నగరానికి చేరుకుంటున్న అందగత్తెలు**

దరాబాద్ వేదికగా 72 మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఈ నెల 10 నుంచి 31వ తేదీ వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ ప్రతిష్ఠాత్మ మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించబోతోంది. ఈ పోటీల్లో 120 దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను తెలంగాణ పర్యాటక శాఖ చకచక చేస్తోంది. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాలకు చెందిన కంటెస్టెంట్స్ హైదరాబాద్ చేరుకుంటున్నారు. ఇప్పటికే పలు దేశాలకు చెందిన బామలు హైదరాబాద్‌లో వాలిపోయారు. అయితే సోమవారం మరో మూడు దేశాలకు చెందిన అందగత్తెలు హైదరాబాద్ రానున్నారు. ఇవాళ పోర్చుగల్, ఘనా, ఐర్లాండ్ దేశాలకు చెందిన ప్రతినిధులు శంషాబాద్ రానున్నారు. వీరికి పూర్తి సంప్రదాయ లాంఛనాలతో స్వాగతం పలికేందుకు పర్యాటక శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ పోటీలకు సంబంధించిన ఏర్పాట్లపై మిస్ వరల్డ్ చైర్ పర్సన్ జూలియా మోర్లీ సన్నాహక, ప్రభుత్వ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు.

# ఉపాధి కూలీలకు కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన.

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ చెట్టుబత్తుల సువర్ణ రాజు. ఉప సర్పంచ్ శిలబోయిన జయ రామకృష్ణ.**

**భీమా పథకాల గురించి గ్రామంలో ప్రచారం చేయిస్తాం సర్పంచ్ సువర్ణ రాజు.**

**పోడూరు మే 5 ప్రజాజ్యోతి న్యూస్ :** పోడూరు మండలం పోడూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ కూలీల వారు పని చేస్తున్న ప్రదేశానికి స్వయంగా ఇండియన్ బ్యాంక్ పోడూరు శాఖ మేనేజర్ బొంతు దుర్గారావు వెళ్లి కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ బొంతు దుర్గారావు మాట్లాడుతూ, ఇటీవల మొగల్తూరు గ్రామంలో జరిగిన ప్రమాదంలో ఉపాధి కూలీలు ముగ్గురు చనిపోవడంతో ఈ బీమా పథకంపై ప్రజలకు అవగాహన ఉండాలని అందరూ కూడా దీంట్లో నమోదు కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపునివ్వడం జరిగిందని అందుకు అనుగుణంగా ప్రతి గ్రామాన్ని సందర్శించి ఉపాధి కూలీల కు కేంద్ర ప్రభుత్వ పథకాలైన జీవన్ జ్యోతి, బీమా యోజన, సురక్ష బీమా యోజన,అటల్ పెన్షన్ యోజన పథకాలపై కూలీలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. పేద మధ్యతరగతి కుటుంబాలు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని దేశ ప్రధాని నరేంద్ర మోడీ సామాజిక భద్రతా పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. సంవత్సరానికి కేవలం రూ.20 చెల్లిస్తే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద రెండు లక్షల రూపాయలు ప్రమాద భీమా అందించడం జరుగుతుంది . ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద సంవత్సరానికి రూ.436 చెల్లిస్తే 2 లక్షల రూపాయలు బీమా కుటుంబానికి అందించడం జరుగుతుందన్నారు . అంతే కాకుండా ఎలాంటి పెన్షన్లు పొందని వారికోసం ప్రత్యేకంగా అటల్ పింఛన్ యోజన పథకం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.



తదనంతరం సర్పంచ్ చెట్టుబత్తుల సువర్ణ రాజు మాట్లాడుతూ మండుటెండను సైతం లెక్కచేయకుండా ఉపాధి కూలీల ప్రదేశాలకు వెళ్లి బీమా పథకాలపై అవగాహన కల్పిస్తున్న మేనేజర్ ని అభినందిస్తున్నామని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇలాంటి అద్భుతమైన పథకాలు రహస్యంగా ఇంతవరకు ఉండిపోయాయని నా ఉద్దేశంలో ప్రజలకు ఎవరికీ తెలియగా వీటిని ఉపయోగించుకోలేకపోతున్నారని, అలాంటిది బ్యాంకు మేనేజర్ బొంతు దుర్గారావు కృషితో ఇలాంటి అవగాహన సదస్సు కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలందరికీ తెలిసి ప్రతి ఒక్కరు ఈ పథకాలను వినియోగించుకో గలుగుతారని, తప్పకుండా వినియోగించుకోవాలి కూడా అని అన్నారు. అంతేకాకుండా అనుకోని ప్రమాదం సంభవించి ఏదైనా జరగరానిది జరిగితే ఆ కుటుంబానికి ఈ డబ్బులు ఎంతో ఆసరాగా ఉంటాయని, కాబట్టి ప్రతి ఒక్కరు ఈ అద్భుతమైన పథకాలను ఉపయోగించుకోవడానికి ముందుకు రావాలని తెలియజేశారు.అలాగే 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఈ పథకంలో చేరేలాగున, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న భీమా పథకాలు గురించి గ్రామంలో ప్రచారం చేయిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఎస్ జయ రామకృష్ణ, ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ కే బాబురావు, ఫీల్డ్ అసిస్టెంట్ కే లక్ష్మి కుమారి, ఉపాధి కూలీల మేస్త్రులు దొంగ లక్ష్మి, పి మహేశ్వరి, బి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

**నర్సంపేట :** ప్రధాని నరేంద్ర మోదీ జనగణన తో పాటు కులగణన చేయాలని తలపెట్టిన చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ,సోమవారం వరంగల్ రోడ్ సర్కిల్ లో పట్టణ అధ్యక్షులు గూడూర్ సందీప్ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం దగ్గర నర్సంపేట పట్టణ బీజేపీ నాయకులతో కలిసి మోధి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా విచ్చేసిన వరంగల్ ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ తలపెట్టిన జనగణనతో పాటు కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు.జనగణన,కులగణన సామాజికంగా, ఆర్థికం గా, రాజకీయంగా ఎంతో ఉపయోగంగా ఉంటున్నన్నారు. 1872 ప్రారంభమైన ఈ కార్యక్రమం జనగణన అనేది ప్రతి 10 ఏళ్లకోసారి 15 సార్లు కొనసాగించారని,చివరిగా 2011 లో చేపట్టగా, కోవిడ్ కారణంగా ఆలస్యం జరిగిందని తెలిపారు.ఈ వివరాలు సేకరించడం ద్వారా
వెనుకబడిన అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం, రిజర్వేషన్ల విధానం,వనరుల పంపిణీ, విద్యా ,ఉద్యోగం,ఎన్నో ఇతర ప్రయోజనాలు కలుగుతాయన్నారు.కులాల వాస్తవ జనాభా,ఆర్థిక పరిస్థితి, ఏ ప్రదేశాలలో ఉన్నారో తెలుసుకుని, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయవచ్చన్నారు, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో డేటా సేకరణ చాలా సులువని, జనగణన ఒక దేశం అభివృద్ధికి మార్గదర్శం అని,కులగణన అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనమన్నారు. ఇందులో అందరం భాగస్వాములం కావాలని కోరారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార



ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న),జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్,రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,బిజెపి నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్,సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు,ఠాకూర్ విజయ్ సింగ్,కార్యదర్శులు చేను నరేష్,సామల ప్రవీణ్ కుమార్,సీనియర్ నాయకులు పొనుగోటి రవీంద్ర చారి,దుగ్యాల సమ్మయ్య,ఠాకూర్ శివాంజన్ సింగ్,నూనె రంజిత్, రూరల్ నాయకులు బట్టు మదన్,తాళ్లపల్లి రాము,బూసాని సుదర్శన్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్,శ్రీనివాస్,కార్యదర్శి చిలువేరు అన్వేష్,నర్సంపేట యువ మోర్చా అధ్యక్షులు తప్పెట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పొనుగోటి హాస్పిటల్‌ను తనిఖీ చేసిన డాక్టర్ బి రవి రాథోడ్

**మహబూబాబాద్, :** సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని పొనుగోటి హాస్పిటల్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అంధించు సేవలకు సంభంధించిన రుసుముల పట్టికను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీకి సంభందించిన పరికరాలను అమర్చు కోవాలని, బయో మెడికల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు ఇచ్చే సర్టిఫికేట్ లను విధిగా తీసుకోవాలని పేరుకొన్నారు . స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్ట్ లు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ, మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ , అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో మరియు వేచి యుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు పెట్టాల్సిందిగా హాస్పిటల్ యాజమాన్యానికి ఆదేశించడం జరిగిందని అన్నారు. ఫామ్ -ఎఫ్ , ఏ రోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ చేసిన అన్ని ఫారం బిఎఫ్,



లు అన్నీ ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్య' ఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. ఈ తనికీ లో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సి సి అనిల్ పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందాల పోటీ పట్ల ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేదు

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి ఫైరయ్యారు. ఓ పక్క వడ్లు అమ్మేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. సిఎం రేవంత్ మాత్రం అందాల పోటీలపై దృష్టి పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందాల పోటీ పట్ల ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతులను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ యార్డుల్లో ధాన్యం కొనుగోలు కోసం పడిగాపులు కాస్తూ ఇప్పటికే ఐదుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారని.. ఇవి సహజ మరణాలు కాదని.. ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనని దుయ్యబట్టారు.పత్తి కొనుగోళ్లలో సీసీఐ అధికారులు రూ.3 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని హరీష్ రావు ఆరోపించారు. కేవలం 20 శాతం పత్తి రైతులకు మాత్రమే మద్దతు ధర లభించిందని, 80 శాతం పత్తిని బ్రోకర్లు రైతుల దగ్గర తక్కువ ధరకు కొని సీసీఐకు ఎక్కువ ధరకు అమ్ముకున్నారని అన్నారు. సీసీఐ అధికారుల పట్ల వెంటనే సిబిఐ దర్యాప్తు చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.



## శ్రీ తేజను పరామర్శించిన అల్లు అరవింద్

**హైదరాబాద్ :** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను సోమవారం ఉదయం ప్రొడ్యూసర్స్ అల్లు అరవింద్, బన్నీ వాసు పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.కిమ్స్ ఆస్పత్రి నుంచి ఇటీవలే డిశ్చార్జ్ అయిన శ్రీతేజ్ ప్రస్తుతం ఏషియన్ ట్రాన్స్‌కేర్ రీహాబిలిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్నాడు. అతని ఆరోగ్యం కుదుటపడేందుకు వైద్యులు అన్నీ చర్యలు చేపట్టారు. తమను ఇంకా గుర్తు పట్టడం లేదని శ్రీతేజ్ తండ్రి తెలిపారు. తాజాగా.. శ్రీతేజ్‌ను పరామర్శించిన అల్లు అరవింద్, బన్నీ వాస్.. అతని ఆరోగ్యం కుదుటపడి మామూలుగా మారే వరకూ అండగా ఉంటామని.. భవిష్యత్తులోనూ శ్రీతేజ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అతని కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. శ్రీతేజ్ ఎప్పటిలానే నార్మల్ స్థితికి వచ్చి అందరి పిల్లల మాదిరిగానే స్కూల్‌కు త్వరగా వెళ్లాలని ఆకాంక్షించారు.శ్రీతేజ్ ఆస్పత్రిలో చేరినప్పటి నుంచీ అల్లు అర్జున్, బన్నీ వాస్ నిరంతరం అతని యోగ క్షేమాలను తెలుసుకుంటూనే ఉన్నారు. ఆస్పత్రి ఖర్చులు సహా, అతని కుటుంబానికి అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్, మైత్రీ మూవీస్ నిర్మాతలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే భవిష్యత్‌లో ఏ అవసరం వచ్చినా అతనికి, అతని ఫ్యామిలీకి అండగా ఉండేందుకు అల్లు అర్జున్ సైతం సిద్ధంగా ఉన్నట్లు బన్నీ టీం తెలిపింది. గతేడాది డిసెంబర్ 4న 'పుష్ప 2' ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. అల్లు అర్జున్ చూసేందుకు భారీగా ఫ్యాన్స్ ఎగబడ్డారు. ఇదే సమయంలో సినిమా చూసేందుకు వెళ్లిన దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన భాస్కర్, అతని భార్య రేవతి, కుమారుడు శ్రీతేజ్ తొక్కిసలాటలో చిక్కుకున్నారు. రేవతి మృతి చెందగా.. శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటి నుంచి ఆస్పత్రిలో శ్రీతేజ్ చికిత్స పొందుతూనే ఉన్నాడు. క్రమంగా కోలుకుంటూ ప్రమాదం నుంచి బయటపడ్డాడు. బాలుడి ఆరోగ్యం నిలకడగా ఉండడంతో వైద్యులు డిశ్చార్జ్ చేయగా.. రీహాబిలిటేషన్ సెంటర్‌కు తరలించారు. ఇక్కడ చికిత్సతో పాటు ఫిజియోథెరపీ అందిస్తున్నారు.తమను గుర్తు పట్టడం లేదని తాజాగా శ్రీతేజ్ తండ్రి మీడియాకు చెప్పారు. తన చెల్లి ఆస్పత్రికి వచ్చి మాట్లాడుతున్నా శ్రీతేజ్ స్పందించడం లేదని వాపోయారు. శ్రీతేజ్ గాయపడి ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి పుష్ప 2 టీం, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు లభించిందని చెప్పారు.

## బస్వాపూర్ గ్రామ వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కోహెడ :** కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామ వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి పరిశీలించారు. బస్వాపూర్ సెంటర్ లో గన్ని బ్యాగ్ లు తేమ శాతం కొలిచే యంత్రాలు, వేయింగ్ మెషిన్స్, పాడి క్లీనర్లు, వేసవి కాలం దృష్టి కుండలో తాగునీటి వసతి, అకాల వర్షాలు వల్ల ధాన్యం తడవకుండా టార్పలిన్ షీట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. తేమశాతం చెక్ చేసి తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ వెరిఫై చేశారు. రైతులతో మాట్లాడారు ధాన్యం లోడ్ చెయ్యడం కోసం లారీలు కొరత ఉందని తెలపగా ట్రాన్స్పోర్ట్ కాంటాక్టర్ లతో మాట్లాడి సరిపడినన్ని లారీలు అందుబాటులో ఉంటే విధంగా చూసుకోవాలని అధికారులు ఆదేశించారు. కలెక్టర్ వెంట్ల డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, సెంటర్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**వనపర్తి :** 32 వ వార్డుకు చెందిన డా" ఏషమోని రవి కుమార్ అనారోగ్యంతో మరణించడం జరిగింది . విషయం తెలుసుకొని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వారి ఇంటికి వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.వనపర్తి పట్టణం 28 వ వార్డుకు చెందిన గుడి బండ ఎల్లా రెడ్డి ( రిటైర్డ్ మున్సిపల్ మేనేజర్) రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది.మాజీ మంత్రి వారి ఇంటికి వెళ్లి పులమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి వెంట మాజీ కౌన్సిలర్ నాగన్న యాదవ్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి గులం ఖాదర్ రవి ప్రకాష్ రెడ్డి చిట్యాల రాము వజ్రాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ పట్ల ఉపాధి హామీ కూలీలు అప్రమత్తంగా ఉండాలి..

హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి



**జమ్మికుంట :** వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణగ్రతలు పెరగటం వలన ఉపాధి హామీ కూలీలు మరియు వ్యవసాయ కూలీలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, కావున ఉపాధి హామీ కూలీలు అప్రమతంగా ఉండాలని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి, అన్నారు. సోమవారం జమ్మికుంట మండలం లోని పెద్ద వావిలాల గ్రామములోని పెద్ద చెరువు వద్ద పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ పై ఆరోగ్య అవగహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, మాట్లాడుతూ,ఉపాధి హామీ కూలీలకు మరియు వ్యవసాయ కూలీలకు వడదెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించి చెప్పారు. వడదెబ్బ నివారణకై ప్రజలు, వివిధ రకాల పనులు చేసే కూలీలు, ప్రయాణికులు అందరూ రోజుకి 15 గ్లాసుల మంచి నీళ్లు త్రాగాలని, నీరు, పళ్ళ రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మ రసం మరియు ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, లేత వర్ణం తెలికైనా తెల్లని కాటన్ దుస్తువులు ధరించాలని, ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు మరియు సాయంత్రం 5 గంటల తర్వాత ఎండ లేని సమయం లో పనులు చేసుకోవాలని సూచించారు. పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి, శుభ్రంగా రెండు పూటలా స్నానం చేయాలని, మాంసం, మందు, మత్తు పదార్తలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎండ వేడిమికి డి హై డ్రేషన్ కాకుండా ఉండడానికి ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలందరికి ఓ ఆర్ ఎస్ పాకెట్స్ ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఏఎన్ఎం రమ , ఆశా కార్యకర్త రమ, ఫీల్డ్ అసిస్టెంట్ కిషన్, మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు...

## వరి సాగులోనూ పాక్షికంగా ఆరుతడి విధానం పాటించాలని తుమ్మల

**హైదరాబాద్ :** వ్యవసాయంలో మరిన్ని మార్పులు రావాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతు వేదికలో..'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమాన్ని తుమ్మల ప్రారంభించారు. సభాపతి ప్రసాద్ కుమార్, వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండ రెడ్డి, వీరితో పాటు ధరూర్ క్లస్టర్ పరిధిలోని రైతులు, విద్యార్థులు హాజరయ్యారు.

# బిజినెస్

## లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ట్రేడవుతున్నాయి. గడిచిన సెషన్‌తో పోలిస్తే సోమవారం లాభాల బాటపట్టాయి. అంతర్జాతీయ మార్కెట్ సానుకూలంగా ఉండటంతో లాభాలు ఊపందుకున్నాయి. ఈ రోజు ఉదయం 10 గంటల సమయానికి నిఫ్టీ 132 పాయింట్లు పెరిగి 24,478 కు చేరింది. సెన్సెక్స్ 391 పాయింట్లు బలంతో 80,891 వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో సానుకూల ధోరణులు, అంతర్జాతీయ వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం మార్కెట్ సెంటిమెంట్‌కు దోహదపడుతుంది. ఇండియా–పాక్ ఉద్రిక్తతలను మార్కెట్ వర్గాలు నిశితంగా పరిశీలిస్తున్నాయి. దీంతోపాటు అమెరికా–చైనా ట్రేడ్‌వార్‌ను మార్కెట్లు గమనిస్తున్నాయి. తగ్గిన చమురు ధరలు ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను తగ్గించి, ఆర్థిక వఅద్ధికి తోడ్పడుతున్నాయి. నిఫ్టీ సూచీలో అదానీ పోర్ట్స్, ఏషియన్ పెయింట్స్, టైటాన్ కంపెనీ, శ్రీరామ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. కొటక్ మహీంద్రా, ఓఎన్‌జీసీ, ఎస్‌బీఐ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, లార్సెన్ షేర్లు నష్టాల్లో ఉన్నాయి. ఎలాంటి వార్తలూ లేకపోవడంతో ప్రామాణిక సూచీలు ఈ వారం స్థిరీకరణ దశలోకి వెళ్లవచ్చని విశ్లేషకులు అంచనా వేశారు. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు ఏ స్థాయి వరకూ వెళతాయన్న దానిపై స్పష్టత లేకపోవడంతో.. మార్కెట్లు ఒక శ్రేణికి పరిమితం కావొచ్చని వెల్లడించారు. మే 6–7 తేదీల్లో జరిగే అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశాలపై మదుపర్లు దృష్టిపెట్టారు. అమెరికా డాలర్ ఇండెక్స్ 99.67 పాయింట్ల వద్దకు చేరింది. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర 59.06 అమెరికన్ డాలర్ల వద్ద ఉంది. యూఎస్ 10 ఏళ్ల బాండ్ ఈల్డ్‌లు 4.3 శాతానికి చేరాయి. అమెరికా మార్కెట్లు గడిచిన సెషన్‌లో గతంతో పోలిస్తే లాభాల్లో ముగిశాయి. ఎస్ అండ్ పీ గత సెషన్‌తో పోలిస్తే 1.47 శాతం లాభపడింది. నాస్‌డాక్ 1.51 శాతం ఎగబాకింది.

## ఎపిలోని గోదావరి ఒడ్డున 'క్లబ్ మహీంద్రా' రిసార్ట్



ఎపిలోని గోదావరి నది ఒడ్డున పచ్చని కొబ్బరితోటలు, సుందరమైన బ్యాక్ వాటర్‌లతో చుట్టుకున్న 'క్లబ్ మహీంద్రా' రిసార్ట్ ప్రారంభమయ్యింది. ఈ రిసార్ట్‌లో 100 గదులు ఉన్నాయి. మొదటి దశలో 50 గదులు ప్రారంభమవుతాయి. మిగిలిన 50 గదులు ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికం నాటికి ప్రారంభమవుతాయని సమాచారం. మహీంద్రా హాలిడేస్ అండ్ రిసార్ట్స్ ఇండియా లిమిటెడ్ లో ప్రధాన బ్రాండ్ అయిన 'క్లబ్ మహీంద్రా' దాని పోర్ట్‌ఫోలియోలో మూడు కొత్త రిసార్ట్‌లను జోడించినట్లు ప్రకటించింది. బ్రాండ్ విస్తరణలో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌లోకి కూడా ప్రవేశించింది. అంతే కాకుండా.. బ్రాండ్ వియత్నాంలోని సైగాన్ ప్రాంతం.. అబుదాబిలో కూడా తన ఉనికిని బలోపేతం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరిలోని దిండి ఆర్వీఆర్.. అద్భుతమైన నదీతీర రిట్రీట్ గంభీరమైన గోదావరి నది వెంబడి ఉంది. పచ్చని కొబ్బరి తోటలు, సుందరమైన బ్యాక్ వాటర్‌లతో చుట్టుముట్టబడిన ఈ రిసార్ట్, కుటుంబం, స్నేహితులతో కాలం గడపడానికి అనువైన ప్రదేశంగా ఉంది.

## 14 బిలియన్ డాలర్ల ఫోన్‌ల దిగుమతికి

# ఆపిల్ కీలక ప్రణాళిక!

జూన్ త్రైమాసికంలో ఆపిల్ తన ఐఫోన్లలో ఎక్కువ భాగాన్ని భారతీయ ఫ్యాక్టరీల నుండి అమెరికా మార్కెట్‌కు దిగుమతి చేసుకోవాలనే లక్ష్యంగా పెట్టుకున్నందున, భారతదేశంలోని ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీలు వి12, వి14 బిలియన్ల మధ్య విలువైన డిమాండ్‌ను తీర్చడానికి బాగా సన్నద్ధమయ్యాయని విశ్లేషకులు భావిస్తున్నారు. భారతదేశంలో ఐఫోన్ ఉత్పత్తి విలువ పరంగా ఆపిల్ 2026 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి వి40 బిలియన్లకు చేరుకుంటుంది. దీని వలన కంపెనీ అమెరికాలో దాని డిమాండ్‌లో 80 శాతం తీర్చనుంది. అలాగే పెరుగుతున్న దేశీయ డిమాండ్‌లో 100 శాతం తీర్చగలదని భావిస్తున్నారు.అయితే జూన్ 2025 త్రైమాసికంలో (ఏప్రిల్ నుండి జూన్ 2025) అమెరికాలో విక్రయించే ఐఫోన్‌లలో ఎక్కువ భాగం భారతదేశంలోనే తయారు అవుతాయని ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ మే 2న ప్రకటించారు. కంపెనీ రెండవ త్రైమాసిక ఆదాయాల సమావేశంలో కుక్ మాట్లాడుతూ.. అమెరికా వెలుపల విక్రయించే చాలా ఆపిల్ ఉత్పత్తులకు చైనా ప్రాథమిక తయారీ స్థావరంగా ఉంటుందని పేర్కొన్నారు.2026 నుండి అమెరికా మార్కెట్ కోసం ఆపిల్ తన ఐఫోన్ ఉత్పత్తి మొత్తాన్ని భారతదేశానికి మార్చాలని యోచిస్తోందని 'ఫైనాన్షియల్ టైమ్స్' నివేదిక పేర్కొన్న తర్వాత కుక్ వ్యాఖ్యలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.చైనా, వియత్నాం ఉత్పత్తులతో పోలిస్తే భారతదేశంలో తయారైన ఉత్పత్తులపై తక్కువ పరస్పర సుంకాలు ఉండటం వల్ల ఈ చర్యకు దారితీసిందని తెలుస్తోంది. అయితే, తన వ్యాఖ్యలు ప్రస్తుత త్రైమాసికానికే పరిమితం అని, భవిష్యత్ త్రైమాసికాలకు మార్గదర్శకత్వం అందించవని కుక్ నొక్కి చెప్పారు. ఈరోజు ఆపిల్‌కు వర్తించే ప్రస్తుత సుంకాలు ఉత్పత్తి మూల దేశంపై ఆధారపడి ఉంటాయి. జూన్ త్రైమాసికానికి ఖూలో విక్రయించే చాలా ఐఫోన్‌లు భారతదేశాన్ని వాటి మూల దేశంగా కలిగి ఉంటాయని, ఖూలో విక్రయించే దాదాపు అన్ని ఖుఖుస, మీఖుష, చాజూజూశ్రీవ ఔష్ఎష్ట్ర, చాఅతీూశీసం ఉత్పత్తులకు వియత్నాం మూల దేశంగా ఉంటుందని భావిస్తున్నామని కుక్ అన్నారు. ప్రస్తుతం ప్రపంచ ఫోన్ ఉత్పత్తిలో చైనా ఆధిపత్యం చెలాయిస్తోంది. మొత్తం సరఫరాలో 76.6% వాటాను కలిగి ఉంది. వియత్నాం 9.9%, భారతదేశం 8.4%, దక్షిణ కొరియా 1.2 శాతం వాటాను అందిస్తున్నాయి. ాఢూ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ ప్రకారం.. డిసెంబర్ 2024, ఫిబ్రవరి 2025 మధ్య భారతదేశం నుండి ఎగుమతి చేయబడిన ఐఫోన్లలో 81.9% ఖూ కి రవాణా అయ్యాయి. మార్చి 2025లో ఎగుమతుల్లో 219% పెరుగుదల తర్వాత ఆ సంఖ్య 97.6%కి పెరిగింది. బహుశా ఆపిల్ అంచనా వేసిన యూఎస్ టారిఫ్‌ల కంటే ముందుగానే ఎగుమతులను వేగవంతం చేయడం వల్ల కావచ్చు. గత సంవత్సరం గురించి మాట్లాడుకుంటే, ఆపిల్ భారతదేశంలో వి22 బిలియన్ల విలువైన ఐఫోన్‌లను అసెంబుల్ చేసింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 60 శాతం కంటే ఎక్కువ. దీని కారణంగా ఈ దశ చైనాను తయారీ కేంద్రంగా వదిలివేయాలనే ప్లాన్‌లో ఉంది. కానీ ఫెంటానిల్ సమస్యపై చైనాపై ఒత్తిడి తెచ్చేందుకు ట్రంప్ స్మార్ట్‌ఫోన్‌లు, కంప్యూటర్‌ల వంటి ఉత్పత్తులకు ప్రత్యేక 20 శాతం సుంకం నుండి తాత్కాలిక మినహాయింపు ఇచ్చారు. కానీ ఇప్పుడు ఈ మినహాయింపు ముగిసింది. భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో ఆపిల్ వాటా 8 శాతం. మీడియా నివేదికల ప్రకారం, 2024 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తుల అమ్మకాలు, ఎక్కువగా ఐఫోన్లు, దాదాపు వి8 బిలియన్లకు చేరుకున్నాయి.




## 3,300కుపైగా కంపెనీల పేర్లు తొలగింపు!

కంపెనీల చట్టం కింద నమోదైన కంపెనీల సంఖ్య తగ్గనుంది. ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు లేనందున తమ పేర్లు తొలగించాలని 3,300కు పైగా కంపెనీలు కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రి త్వ శాఖకు దరఖాస్తు చేశాయి. దీనిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని వివిధ రాష్ట్రాల రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (ఆర్ఓసీ) పత్రికల్లో నోటిఫికేషన్లు జారీ చేశాయి. కంపెనీల చట్టంలోని సెక్షన్ 248 (2) ప్రకారం ఏదైనా కంపెనీ నమోదైన ఏడాదిలోగా వ్యాపారం ప్రారంభించక పోయినా లేదా ఒక ఆర్థిక సంవత్సరం తర్వాత వరుసగా రెండేళ్ల పాటు ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు చేయకపోయినా ఆ కంపెనీ తమ పేరును రికార్డుల నుంచి తొలగించమని కోరవచ్చు. అయితే అందుకు వాటాదారుల్లో 75 శాతం మంది ఆమోదం కావాలి. మహారాష్ట్ర నుంచే ఎక్కువ: తమ పేర్లను రికార్డుల నుంచి తొలగించమని మహారాష్ట్ర నుంచే ఎక్కువ కంపెనీలు కోరాయి. ఆ రాష్ట్రం నుంచి దీనికి సంబంధించి 700కు పైగా కంపెనీల నుంచి విజ్ఞప్తులు అందాయి. ఢిల్లీ (500ం) కర్ణాటక (350ం) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. గుజరాత్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ నుంచి కూడా రెండేసి వందల కంపెనీలు ఇందుకోసం విజ్ఞప్తి చేశాయి. ఈ ఏడాది మార్చి నెలాఖరు నాటికి దేశంలో 28,52,449 కంపెనీలు నమోదై ఉండగా అందులో 18,50,932 కంపెనీలు మాత్రమే చురుగ్గా పని చేస్తున్నాయి.




# స్పోర్ట్స్

## ధర్మశాలలో దంచికొట్టిన పంజాబ్

యువ ఆటగాడు ప్రభ్‌సిమ్రన్ సింగ్(91) అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోవడంతో పంజాబ్ కింగ్స్ భారీ స్కోరు సాధించింది. ఫోర్లు, సిక్సర్లతో హోరెత్తించి లఖ్‌నవూ బౌలర్లను ఉతికి ఆరేశాడు. బ్యాటింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై బ్యాటర్లు చెలరేగడంతో లఖ్‌నవూ ముందు భారీ టార్గెట్ ఉంచింది. నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 236 పరుగులు చేసింది. ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్లు ఆదివారం తలబడ్డాయి. టాస్ గెలిచిన లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో పంజాబ్ టీమ్ బ్యాటింగ్‌కు దిగింది. తొలి ఓవర్‌లోనే ప్రియాంశ్ ఆర్యను అవుట్ చేసి ఆకాశ్ సింగ్ షాకిచ్చాడు. అయితే ఆ తర్వాత లఖ్‌నవూ బౌలర్లకు చుక్కలు కనిపించాయి. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (48 బంతుల్లో 91) తన ఫామ్‌ను కొనసాగిస్తూ మరో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అతడికి కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (45), జాస్ ఇంగ్లిస్ (30) సహకరించారు. చివర్లో శశాంక్ సింగ్ (33 నాటౌట్) కీలక పరుగులు చేశాడు. దీంతో పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 236 పరుగులు చేసింది. లఖ్‌నవూ బౌలర్లలో ఆకాశ్ సింగ్, దిగ్వేష్ రాఠీ రెండేసి వికెట్లు తీశారు. ప్రిన్స్ యాదవ్ ఒక వికెట్ తీశాడు. 237 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన లఖ్‌నవూ 27 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఓపెనర్ మిచెల్ మార్ష్ ఐదు బంతులు ఎదుర్కొని ఖాతాతెరవకుండానే వెనుదిరిగాడు.



అర్ష్‌దీప్ వేసిన బంతిని గాలిలోకి లేపడంతో వధేరా క్యాచ్ అందుకున్నాడు. మూడో ఓవర్‌లో అర్షదీప్ లఖ్‌నవూకు మరోషాక్ ఇచ్చాడు. మార్‌క్రమ్(13)ని అవుట్ చేశాడు. నికోలస్ పూరన్(6)ను అర్షదీప్ ఎల్‌బిడబ్ల్యూగా అవుట్ చేశాడు. రిషబ్ పంత్ 18 పరుగులకే ఔటయ్యాడు. తొమ్మిది ఓవర్లకు 71/4. మిల్లర్(10), బదోని (17) పరుగులతో క్రీజులో ఉన్నారు.


## ఉత్కంఠ పోరులో కెకెఆర్ విజయం




ఆదివారం ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్తాన్ రాయల్స్ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ అజంక్య రహానే బ్యాటింగ్ ఎంచుకున్నాడు. బ్యాటర్లందరూ తమ వంతు పాత్ర పోషించి పరుగులు చేయడంతో కోల్‌కతా నైట్ రైడర్స్ ప్రత్యర్థి ముందు భారీ టార్గెట్ ఉంచింది. ఆండ్రూ రస్సెల్ (57) హాఫ్ సెంచరీ చేశాడు. ఓపెనర్ గుర్బాజ్ (35), కెప్టెన్ రహానే (30), రఘువంశీ (44) కీలక ఇన్నింగ్స్ ఆడారు. దీంతో కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. రాజస్తాన్ బౌలర్లలో ఆర్చర్, యుధ్వీర్ సింగ్, తీక్షణ, రియాన్ పరాగ్ ఒక్కో వికెట్ తీశారు. 207 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్తాన్ ఆరంభంలోనే కీలక వికెట్లు కోల్పోయింది. 71 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో రియాన్ పరాగ్ (95) అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి జట్టును గెలిపించే ప్రయత్నం చేశాడు. అతడికి హెట్ మెయర్ (29) సహకరించాడు. అయితే పరాగ్ అవుటైన తర్వాత కోల్‌కతా పట్టు బిగించింది. అయితే చివర్లో శుభమ్ దూబే (25) కేకేఆర్‌ను భయపెట్టాడు. బౌండరీలతో విరుచుకు పడ్డాడు. చివరి బంతికి మూడు పరుగులు చేయాల్సిన దశలో కేవలం సింగిల్ మాత్రమే చేశాడు. దీంతో ఆర్ఆర్ ఒక్క పరుగు తేడాతో ఓడిపోయింది. 20 ఓవర్లలో 205 పరుగులు మాత్రమే చేసింది. కోల్‌కతా బౌలర్లలో వరుణ్ చక్రవర్తి, మొయిన్ అలీ రెండేసి వికెట్లు తీశారు.

## షమీపై వేటు.. ఉనాద్కత్‌కు చోటు?

అనుకున్నంతగా రాణించలేకపోతున్న సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ లేకుండానే బరిలోకి దిగన్నుట్టు తెలుస్తోంది. ఢిల్లీతో మ్యాచ్‌లో షమీని పక్కన పెట్టేఅవకాశం ఉంది. అతని స్థానంలో జయదేవ్ ఉనాద్కత్‌ను జట్టులోకి తీసుకోవాలని భావిస్తున్నారు. ఉనాద్కత్ చేరికతో అదనపు బ్యాటర్‌ను ఇంపాక్ట్ ప్లేయర్‌గా సన్‌రైజర్స్ మరింత బలం చేకూరనుంది. బరిలోకి దించవచ్చు. ఈ సీజన్లో షమీ 9 మ్యాచ్లు ఆడి 11.23 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. ఇతర బౌలర్లు కూడా గొప్ప ప్రదర్శన చేయకపోయినా.. అనుభవం కలిగిన షమీ వైఫల్యం జట్టుపై తీవ్ర ప్రభావం చూపింది. ఇంకా ప్లేఆఫ్స్ అవకాశాలు సజీవంగా ఉన్న నేపథ్యంలో.. బౌలింగ్ విభాగంలో ఈ మార్పు చేయనుంది. ప్యాట్ కమిన్స్, హర్షల్ పటేల్, జయదేవ్ ఉనాద్కత్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. జీషన్ అన్సారీస్పెషలిస్ట్ స్పిన్నర్‌గా బరిలోకి దిగనున్నాడు. అన్సారీ వైఫల్యం కూడా జట్టుకు దెబ్బతీసింది.







# స్పోర్ట్స్ డ్రామాలో సుహాస్.. తమిళంలో అరంగేట్రం

కలర్ ఫొటో, రైటర్ పద్మభూషణ్ తదితర సినిమాలతో ఆకట్టుకున్న హీరో సుహాస్.. ఇప్పుడు తమిళ చిత్రసీమలోనూ అడుగుపెట్టాడు. సూరి హీరోగా నటిస్తున్న ఓ మూవీలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఇందుకు సంబంధించిన ఫస్ట్ లుక్ ని తాజాగా రిలీజ్ చేశారు. సూరి, మహిమ నంబియార్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా మండాడీ. ఇందులో తెలుగు నటుడు సుహాస్ కీలక పాత్ర చేస్తున్నాడు. లుంగీ, నెరిసిన జుట్టుతో సునామీ రైడర్స్ ?అనే జెర్సీతో కనిపించాడు. ప్రతినాయక పాత్రలా అనిపిస్తోంది. మతిమారన్ దర్శకుడు కాగా త్వరలో రిలీజ్ వివరాలు ప్రకటించనున్నారు. జీవీ ప్రకాశ్ సంగీతమందిస్తున్నాడు.





# ఓటీటీలోకి సిద్ధు జొన్నలగడ్డ జాక్ మూవీ

యువ కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డ నటించిన తాజా చిత్రం 'జాక్'. కొంచెం క్రాక్ అనేది ట్యాగ్‌లైన్. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం గతనెల 10వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. మే 8వ తేదీన ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఇది ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ నెట్‌ఫ్లిక్స్ ఇండియా సౌత్ ఎక్స్ ఖాతాలో తాజాగా పోస్ట్ పెట్టింది. డీజే టిల్లుతో యూత్‌తోపాటు ఫ్యామిలీ ఆడియెన్స్‌లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు సిద్ధు జొన్నలగడ్డ ఆ తర్వాత టిల్లు స్క్వేర్ మూవీతో మరో హిట్ అందుకున్నాడు. ఈ రెండు సినిమాల తర్వాత సిద్ధు జొన్నలగడ్డ కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం జాక్ బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్ట్ చేశాడు. బేబి సినిమాతో అదిరిపోయే క్రేజ్ సంపాదించిన వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించింది. కథ గురించి: జాక్ అలియాస్ పాబ్లో నెరోడా (సిద్ధు జొన్నలగడ్డ) చాలా తెలివైన కుర్రాడు. చిన్నప్పటి నుంచి ఏవోవో కావాలని కలలు కంటుంటాడు. కానీ ఏది కూడా రూల్ ప్రకారం చేయడు. తనకంటూ ఒక సేఫరేట్ స్టయిల్ పెట్టుకుంటాడు. తనకి సాధారణమైన పని చేయడం ఇష్టం వుండదు. 'రా' ఏజెంట్ కావాలని అనుకుంటాడు. ఇంటర్వ్యూకి వెళ్తాడు. అయితే జాబ్ వచ్చేలోపే దేశాన్ని కాపాడే ఓ మిషన్ లో భాగంగా ఉగ్రవాదులు వెంటపడతాడు. తీవ్రవాదిని వెదుక్కుంటూ నేపాల్ వెళ్తాడు. తర్వాత ఏం జరిగింది? ఈ కథలో మనోజ్ (ప్రకాష్ రాజ్), రెహ్మాన్ (రాహుల్ దేవ్), అఫ్షాన్ బేగం (వైష్ణవి చైతన్య) ఎవరు? చివరి జాక్ మిషన్ సక్సెస్ అయ్యిందా లేదా? అనేది మిగతా కథ.




# సెంచరీ కొట్టిన అర్జున్ సర్కార్

'హిట్3: ది థర్డ్ కేస్' వంద కోట్ల క్లబ్‌లో చేరిపోయింది. కేవలం నాలుగురోజుల్లోనే ఈ రికార్డ్‌ను సాధించడంతో నాని ఫ్యాన్స్‌లో మరింత ఉత్సాహం పెరిగింది. మొదటిరోజే భారీ ఓపెనింగ్స్ రాబట్టిన ఈ మూవీ ఆ తర్వాతి రోజుల్లో కూడా జోరు పెంచింది. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద ఈ మూవీకి పెద్దగా పోటీ లేకపోవడం ఆపై సినిమా పట్ల పాజిటీవ్ టాక్ రావడంతో థియేటర్స్ వద్ద అర్జున్ సర్కార్ సందడి చేస్తున్నాడు. హిట్3 వంద కోట్ల క్లబ్‌లో చేరిందని తాజాగా ఒక పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. శైలేష్ కొలను దర్శకత్వంలో వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రోడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన ఈ చిత్రం మే 1న విడుదలైంది. ఈ చిత్రంలో శ్రీనిధీ శెట్టి హీరోయిన్‌గా నటించారు. హిట్3 సినిమా కేవలం నాలుగురోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 101 కోట్ల గ్రాస్ రాబట్టినట్లు ప్రకటించారు. నాని కెరీర్‌లో ఇప్పటి వరకు అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రంగా దసరా (రూ.120 కోట్లు) ఉంది. మరో వారంలోపే ఆ రికార్డ్‌ను సులువుగా హిట్3 చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు నాని కెరీర్‌లో వంద కోట్ల క్లబ్‌లో ఉన్న సరిపోదా శనివారం రూ.101 కోట్లు, ఈగ రూ. 100 కోట్లు చిత్రాలు ఉన్నాయి. ఇప్పుడు హిట్3 నాలుగో చిత్రంగా రికార్డ్? క్రియేట్ చేసింది. హిట్3 విడుదల సమయంలో సూర్య 'రెట్రో', హిందీలో అజయ్ దేవగణ్ 'రైడ్ 2' చిత్రాలు మే 1న థియేటర్లలోకి వచ్చాయి. వాటిలో ఏదీ పెద్దగా ప్రేక్షకులను మెప్పించలేదు. కానీ, హిట్3 మూవీలో కాస్త వయెలెన్స్ ఎక్కువగా ఉన్నప్పటికీ నాని అద్భుతమైన నటనతో దుమ్మురేపాడు. ఈ మూవీకి నిర్మాత కూడా నానినే కావడం విశేషం. త్వరలో 'ప్యారడైజ్' షూటింగ్‌లో నాని జాయిన్ అవుతాడు. ఆ తర్వాత సుజీత్‌తో సినిమా చేస్తాడు. ఇదే కాకుండా మెగాస్టార్ చిరంజీవి-శ్రీకాంత్ ఓదెల చిత్రానికి నిర్మాత కూడా నానినే. ఇలా నాని లైనప్ స్ట్రాంగ్ గా ఉంది.




# పెద్దిలో రామ్ చరణ్ షాట్‌ని రీక్రియేట్ చేసిన డీసీ.. అదిరిపోలా?

రామ్ చరణ్, జాన్వీ కపూర్ ప్రధాన పాత్రలలో బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రం పెద్ది. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు దర్శకుడు. అయితే ఈ మూవీని వచ్చే ఏడాది రామ్ చరణ్ బర్త్ డే స్పెషల్‌గా రిలీజ్ చేయనున్నారు. ఇటీవల మూవీ నుండి గ్లింప్స్ విడుదల కాగా, ఇందులో రామ్ చరణ్ క్రికెట్ షాట్ అయితే ఓ రేంజ్‌లో ఉంది. పెద్ది సినిమాను బుచ్చిబాబు ఏ స్థాయిలో ఊహించుకున్నాడో.. అతని విజన్ ఏంటో ఒక్క ఫస్ట్ షాట్‌తోనే అర్థమైపోయింది. గ్లింప్స్ రిలీజ్ అయిన తర్వాత నుండి ఆ షాట్‌ని చాలా మంది అనుకరించే ప్రయత్నం చేస్తున్నారు. చిన్న చిన్న టోర్నమెంట్స్‌లోనే కాక ఇప్పుడు ఐపీఎల్ జట్టు డీసీ తమ ప్రమోషన్‌లో కూడా వాడుకోవడం విశేషం. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్), ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ) మధ్య మ్యాచ్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ నేపథ్యంలో డీసీ టీమ్ ఓ వీడియో విడుదల చేయగా, ఇది ఎంతగానో ఆకట్టుకుంది. 'పెద్ది' సినిమా గ్లింప్స్ ఆడియోతో ఈ వీడియోను ఎడిట్ చేయగా, ఇందులో రామ్‌చరణ్ కొట్టిన షాట్‌ను ఢిల్లీ ఆటగాడు సమీర్ రిజ్వీ రీక్రియేట్ చేసి చూపించాడు. దీన్ని ఢిల్లీ క్యాపిటల్స్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేయగా పెద్ది టీమ్ రీట్వీట్ చేసింది. ఇప్పుడు ఈ వీడియో కూడా ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం వీడియో అయితే నెట్టింట తెగ హల్‌చల్ చేస్తుంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే ఈ రోజు జరిగే మ్యాచ్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు చాలా కీలకం. ప్లేఆఫ్స్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో తప్పనిసరిగా గెలవాల్సిందే. ఓడితే మాత్రం ప్లేఆఫ్స్ రేసు నుంచి ఎస్ఆర్‌హెచ్ తప్పుకున్నట్టే.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com